


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

మంగళవారం | 13 మే 2025 | విజయవాడ

సంపుటి 18 | సంచిక 200

| పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




- APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
- నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
- కరెంట్ అఫైర్స్
- నమూనా ప్రశ్నాపత్రాలు
- విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - వసంత ఋతువు, చైత్ర బహుళ పాడ్యమి రా.10.53, విశాఖ ఉ.8.02 వర్జ్యం మ.12.25 నుంచి 2.10 వరకు
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు దుర్ముహూర్తం ఉ.8.08 నుంచి 8.58 వరకు తిరిగి రా. 10.48 నుంచి 11.33 వరకు

## లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు



5 లో

● ఒక్కరోజులో రూ.16 లక్షల కోట్లకు పెరిగిన సంపద ● ఏకంగా 2,975.43 పాయింట్లు లాభపడిన సెన్సెక్స్ ● 916.70 పాయింట్లు పెరిగిన నిఫ్టీ ● 2021 ఫిబ్రవరి 1 తర్వాత ఇదే అతి పెద్ద ర్యాలీ

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్



6 లో

### 20 మంది మావోలు హతం

ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. బీజాపూర్ సరిహద్దు ప్రాంతంలో జరిగిన ఎదురుకాల్పుల్లో 20 మంది మావోయిస్టులు హతమయ్యారు. 20 మంది మావోల్లో 11 మృతదేహాలకు పోస్ట్‌మార్టం పూర్తయింది.

## యుద్ధం బాలీవుడ్ మూవీ కాదు

● యుద్ధమేమీ రొమాంటిక్‌గా ఉండదు ● ఆర్మీ మాజీ చీఫ్ జనరల్ మనోజ్ నరవణే స్ట్రాంగ్ కౌంటర్



6 లో

# నీళ్లు - రక్తం ఒకటి కాదు

## ఉగ్రవాదుల కలలో కూడా ఊహించని దెబ్బ కొట్టాం



6 లో

ఉగ్రవాదులు కలలో కూడా ఊహించనంత దారుణంగా మన సైన్యం వారిని దెబ్బతీసిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. సైనికుల పరాక్రమం, సాహసాలకు సెల్యూట్ చెప్పారు. ఆపరేషన్ సిందూర్ అనంతరం ఆయన తొలిసారి జాతినుద్దేశించి ప్రసంగించారు. గడిచిన నాలుగు రోజులుగా భారత సైన్యం సామర్థ్యాన్ని, సంయమనాన్ని చూస్తున్నాం. నిఘా వర్గాల సామర్థ్యం, శాస్త్రసాంకేతిక సామర్థ్యాన్ని దేశం చూసింది. మన దేశం అసమాన వీరత్వాన్ని ప్రదర్శించింది.

● మన తల్లుల సిందూరం దూరం చేస్తే.. ఏం జరుగుతుందో చేసి చూపించాం ● కేవలం మూడు రోజుల్లో పాకిస్తాన్ భయంతో వణికిపోయింది ● ఉగ్రవాదులను మట్టిలో కలిపేందుకు సైన్యానికి పూర్తి స్వేచ్ఛనిచ్చాం ● పహల్గామ్ ఉగ్రదాడి వ్యక్తిగతంగా బాధించింది ● పాకిస్తాన్ న్యూక్లియర్ బ్లాక్‌మెయిల్స్‌కు భయపడేది లేదు ● మన భారత సైన్యానికి సెల్యూట్ ● ఆపరేషన్ సిందూర్‌పై జాతినుద్దేశించి ప్రధాని నరేంద్రమోడీ ప్రసంగం

## ఏజెన్సీ ప్రాంతాల్లో స్థానికులకే ఉద్యోగాలు

● ప్రభుత్వ ఉద్యోగాల్లో గిరిజనులకు న్యాయం చేసేందుకే 2000లో జీ.వో నెంబర్ 3 తెచ్చాం ● న్యాయ సమీక్షలో రద్దయిన జీవో నెంబర్ 3ను పునరుద్ధరణకు చర్యలు ● 2020లో రద్దయిన జీ.వో నెంబర్ 3 స్థానంలో గిరిజనులకు లబ్ధిచేసే నిర్ణయాలపై అధ్యయనం ● గిరిజన సంక్షేమ శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి

ఏజెన్సీ ప్రాంతాల్లో స్థానిక గిరిజనులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో నూరు శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కట్టుబడి ఉన్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయడు అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థానిక గిరిజనులకు 100 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉమ్మడి రాష్ట్రంలో 2000 ఏడాదిలో జీ.వో నెంబర్ 3 తెచ్చామని సిఎం చంద్రబాబు గుర్తు చేశారు. న్యాయ సమీక్షలో రద్దయిన జీవో నెంబర్ 3 పునరుద్ధరణకు తీసుకావల్సిన చర్యలపై అధికారులతో సమీక్ష చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాలు, మార్గదర్శకాలు పాటిస్తూనే... 2020లో రద్దయిన జీ.వో నెంబర్ 3 పునరుద్ధరణకు ఉన్న అవకాశాలపై అధ్యయనం చేయాలని అధికారులను సిఎం ఆదేశించారు.



2 లో



## గండికోటకు మహర్దశ

నాలుగు ఎకరాల విస్తీర్ణంలో ప్రీమియం టెంట్ సిటీ ఏర్పాటు

## కొంగు బంగారంగా రేణుక ఎల్లమ్మ తల్లి

● శ్రీ రేణుక ఎల్లమ్మ ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేశాం ● కాకతీయుల కాలం నాటి నుండి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ నుండి హుస్నాబాద్ ఎల్లమ్మకీ చరిత్ర ఉంది ● హుస్నాబాద్ శ్రీ రేణుక ఎల్లమ్మ ఉత్సవాల్లో మంత్రి పొన్నం



3 లో

శ్రీ రేణుక ఎల్లమ్మ ఆశీర్వాదం అందరి మీద ఉండాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అమ్మవారిని కోరుకున్నారు. సోమవారం హుస్నాబాద్ శ్రీ రేణుక ఎల్లమ్మ ఉత్సవాల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. వైశాఖ పౌర్ణమి నుండి హుస్నాబాద్ ఎల్లమ్మ ఉత్సవాలు బోనాలు ప్రారంభమయ్యాయి. మళ్ళీ పౌర్ణమి వరకు జరిగే ఉత్సవాలు లక్షలాది మంది పాల్గొని అంగరంగ వైభవంగా జరుపుకుంటున్నారు.

## రేవంత్ ఒక సైకో



### సీఎం రేవంత్‌పై ఈటల హాట్ కామెంట్స్

● సీఎం రేవంత్ రెడ్డిపై విరుచుకుపడ్డ ఎంపీ ఈటల రాజేందర్ ● ఈటలకు పదవి అడ్డుకున్నది కిషన్ రెడ్డి అయితే రేవంత్‌పై విమర్శలు ఎందుకు? ● కౌంటర్ ఇచ్చిన టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ● ఈటల పాగల్ అయ్యిండు : జగ్గారెడ్డి ● రేవంత్‌ను విమర్శిస్తే ఊరుకోబోమని హెచ్చరిక ● రాజకీయ వేడి రగిలించిందికే ఈటల వ్యాఖ్యలా?

దేశంలో ఇండియా పాకిస్తాన్‌ల మధ్య యుద్ధ వాతావరణం జరుగుతుంటే తెలంగాణ రాజకీయాల్లో బిజెపి వర్సెస్ కాంగ్రెస్ నేతల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ వివాదాస్పద వ్యాఖ్యలు చిలికి చిలికి గాలి వానగా మారి వేసవిలో మరింత రాజకీయ వేడిని రగిల్చింది. సీఎం రేవంత్ రెడ్డిపై ఎంపీ ఈటల రాజేందర్ చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ కాంగ్రెస్ కార్యకర్తలు ఆయన ఇంటిపై దాడి ప్రయత్నం చేశారు.

7 లో

## తెలంగాణను నం.1 రాష్ట్రంగా చేయడమే లక్ష్యం

● తెలంగాణకు బ్రాండ్ అంబాసిడర్లుగా మారండి ● సాఫ్ట్‌వేర్, లైఫ్‌సైన్సెస్ రంగాల్లో జీసీసీ హబ్‌గా హైదరాబాద్ ● ఏఐ-రెడీ డేటా సెంటర్లు, తయారీ రంగాలకు కేంద్రంగా మారిన మహానగరం ● సొనాటా సాఫ్ట్ వేర్ సంస్థ నూతన ఫెసిలిటీ సెంటర్‌ను ప్రారంభించిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి



3 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## మాయ మాటలు వద్దు



3 లో

● ప్రతీ బీసీ పారిశ్రామిక వేత్తగా ఎదగాలి ● రాజీవ్ యువ వికాసం సబ్సిడీ రుణాలు దరఖాస్తు దారులందరికి ఇవ్వాలి ● గత బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీలకు ఒరగబెట్టిందేమీ లేదు ● కాంగ్రెస్ ప్రభుత్వం అయినా..బీసీలకు న్యాయం చేయాలి ● 13 బీసీ సంఘాల సమావేశంలో జాతీయ బీసీ అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్

## ప్రజలకు మరింత చేరువగా సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్‌లు

● అమలులోకి మరో 25 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ ● ప్రజలకు సంతృప్తికర సేవలే అంతిమ లక్ష్యం ● రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

చిత్తశుద్ధి, క్రుణ, సానుభూతి, మాన్వ్యం, అంకిత్భావాలు కలగలిపితేనే నర్సులు అని, ఈ వృత్తిని ఎంచుకున్నందుకు అభినందనలని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు.

వివరాలు-7లో



## ఇరిగేషన్ పనులకు రూ.344 కోట్లు



2 లో

● 7 రోజుల వ్యవధిలో షార్ట్ టెండర్లు ● అధికారులతో మంత్రి నిమ్మల టెలీకాన్ఫరెన్స్

సాగునీటి ప్రాజెక్ట్‌ల నిర్వహణ, మరమ్మతు పనులను చేపట్టడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. 2025 ఖరీఫ్ ప్రారంభానికి ముందు నీటిపారుదల వ్యవస్థలను సాధారణ స్దితికి తీసుకురావాలని ఆదేశించారు.

## నర్సుల సేవలు వెలకట్టలేనివి

● నర్సుల సమస్యలు పరిష్కరించడానికి ప్రయత్నిస్తా ● పిఠాపురం నర్సులతో భేటీలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

నర్సుల సేవలు అనన్య సామాన్యమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా పిఠాపురం నియోజకవర్గానికి చెందిన ప్రభుత్వ స్టాఫ్ నర్సులతో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యా ణ్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు.



2 లో



# ఏపీపీఎస్సీ స్కాంలో తాడేపల్లి పెద్దలతో సహా గౌతమ్ సవాంగ్ హస్తం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీపీఎస్సీ స్కాంలో తాడేపల్లి పెద్దలతో సహ అప్పటి ఛైర్మన్ గౌతమ్ సవాంగ్ హస్తముందని బయోడైవర్సిటీ బోర్డు ఛైర్మన్ నీలాయపాలెం విజయ్ కుమార్ పేర్కొన్నారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం జరిగిన విలేఖరుల సమావేశంలో నీలాయపాలెం విజయ్ కుమార్ మాట్లాడారు. జగన్.. ఏపీపీఎస్సీ ఛైర్మన్ గా నియమించిన గౌతమ్ సవాంగ్ ఏ తప్పు చేయకపోతే ఎందుకు వాలంటరీ రిటైర్ మెంట్ తీసుకొని పారిపోయాడో చెప్పాలి. ఈ గౌతమ్ సవాంగ్ అనేకమంది ఏపీపీఎస్సీ అభ్యర్థుల పొట్టకొట్టాడు. అవినీతికి పాల్పడ్డారని ఆరోపిస్తూ పీఎస్ఆర్ ఆంజనేయులుపై కూడా కేసు పెట్టారు. కామ్ సైన్ ఛైర్మన్ మధుపై కూడా కేసు నమోదు చేశారు. అత్యంత కీలకమైన వ్యక్తి పీఎస్ఆర్ ఆంజనేయులు, అప్పట్లో ఛైర్మన్ గా ఉన్న గౌతమ్ సవాంగ్ లు కోర్టుకు అనేక అబద్ధాలు చెప్పారు. ఏపీపీఎస్సీ అభ్యర్థులు వేసిన కేసును దారి మళ్లించారు. కోర్టు తీర్పు రాకుండానే హడావిడిగా గౌతమ్ సవాంగ్ రిజైన్ చేసి పారిపోయారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఏపీపీఎస్ సీకి గౌతమ్ సవాంగ్ వాలంటరీ రిటైర్ మెంట్ తీసుకొని పారిపోయాడు. ఇంకా 3 సంవత్సరాలు సర్వీసు ఉండగానే వదిలి పారిపోయాడు. సాధారణంగా ఏపీపీఎస్ సీ ఛైర్మన్ ను తొలగించాలంటే సుప్రీం కోర్టుకు వెళ్లాలి. పార్లమెంటుకు పోవాలి. ఒక కమిటీ వేయాలి. అసలు ఏపీపీఎస్సీ ఛైర్మన్ ను తీయడం అసాధ్యం. వీలుకాదు. అలాంటిది తన పదవినే స్వయంగా వదలి పారిపోయిన వ్యక్తి గౌతమ్ సవాంగ్. గోల్ మాల్ లో తన ప్రమేయం లేకపోతే ఎందుకు పారిపోతాడు? 2018లో టీడీపీ హయాంలో అప్పటి టీడీపీ ప్రభుత్వం ఏపీపీఎస్సీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆ తరువాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఏపీపీఎస్సీ పరీక్షలు నిర్వహించింది. కాగా.. పేపర్లు రుద్దడం(మూల్యాంకనం, అవాల్యేషన్) ఏపీపీఎస్సీ పరీక్షా పత్రాలను వ్యక్తిగతంగా దిద్దుతారు. ఈ పేపర్లు దిద్దడానికి ఒక స్థాయి వ్యక్తి అవసరం. పేపర్లు దిద్దేవారికి ఒక అర్హత అంటూ ఉండాలి.

# ఏజెన్సీ ప్రాంతాల్లో స్థానిక గిరిజనులకే ఉద్యోగాలు

**• ప్రభుత్వ ఉద్యోగాల్లో గిరిజనులకు న్యాయం చేసేందుకే 2000లో జీ.వో నెంబర్ 3 తెచ్చాం • న్యాయ సమీక్షలో రద్దయిన జీవో నెంబర్ 3ను పునరుద్ధరణకు చర్యలు • సుప్రీంకోర్టు ఆదేశాలు, మార్గదర్శకాలు పాటిస్తూ గిరిజనులకు న్యాయం చేస్తాం • 2020లో రద్దయిన జీ.వో నెంబర్ 3 స్థానంలో గిరిజనులకు లబ్ధిచేసే నిర్ణయాలపై అధ్యయనం • గిరిజన సంక్షేమ శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏజెన్సీ ప్రాంతాల్లో స్థానిక గిరిజనులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో నూరు శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కట్టుబడి ఉన్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థానిక గిరిజనులకు 100 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉమ్మడి రాష్ట్రంలో 2000 ఏడాదిలో జీ.వో నెంబర్ 3 తెచ్చామని సిఎం చంద్రబాబు గుర్తు చేశారు. న్యాయ సమీక్షలో రద్దయిన జీవో నెంబర్ 3 పునరుద్ధరణకు తీసుకావల్సిన చర్యలపై అధికారులతో సమీక్ష చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాలు, మార్గదర్శకాలు పాటిస్తూనే... 2020లో రద్దయిన జీ.వో నెంబర్ 3 పునరుద్ధరణకు ఉన్న అవకాశాలపై అధ్యయనం చేయాలని అధికారులను సిఎం ఆదేశించారు. సోమవారం సచివాలయంలో గిరిజన సంక్షేమ శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష చేశారు. ఈ రివ్యూలో గిరిజన సంక్షేమ శాఖ, న్యాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

**గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే సమస్య సంక్లిష్టం :**

ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ 1986లో వచ్చిన జీవో ప్రకారం ఏజెన్సీలో స్థానిక గిరిజనులకు టీచర్ పోస్టుల్లో 100 శాతం రిజర్వేషన్లు తెచ్చాం. దీనిపై న్యాయపరమైన చిక్కులు రావడంతో మళ్లీ పెరిగిన మహిళ రిజర్వేషన్ల శాతాన్ని కూడా పరిగణనలోకి తీసుకుని 2000 సంవత్సరంలో జీవో ఎంఎస్ నంబర్ 3 తెచ్చాం. దీన్ని అమలు చేయడం ద్వారా సుమారు 4,626 టీచర్ ఉద్యోగాలు ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులకు దక్కాయి. అయితే జీవో నెంబర్ 3 పై 2002లో కొందరు కోర్టును ఆశ్రయించగా... వివిధ స్థాయిల్లో విచారణ అనంతరం 2020లో ఈ ఉత్తర్వులను సుప్రీంకోర్టు రద్దు చేసింది. అయితే గత ప్రభుత్వం దీనిపై రివ్యూ పిటిషన్ వేయడంలో తీవ్ర నిర్లక్ష్యం పాటించింది. దీంతో రివ్యూ పిటిషన్ ను కూడా సుప్రీం కోర్టు కొట్టేసింది. ఈ కారణంగా గిరిజనులు జీవో నెంబర్ 3 ద్వారా లభించే లబ్ధిని కోల్పోయారు అని సిఎం అన్నారు.

**చట్టపరమైన అడ్డంకులపై అధ్యయనం :**

జీవో నెంబర్ 3 పునరుద్ధణ లేదా అదే తరహా న్యాయం చేసేందుకు గిరిజనులకు ఎన్నికల సమయంలో చంద్రబాబు హామీ ఇచ్చారు. ఈ హామీ మేరకు జీ.వో నెంబర్ 3 రద్దు అనంతర పరిణామాలపై అధికారులతో సీఎం చర్చించారు. గిరిజన ప్రాంతాల్లో జీవో 3 ద్వారా నాడు గిరిజనులకు కలిగిన లబ్ధిని పునరుద్ధరించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఏజెన్సీలో ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థానిక గిరిజనులకు నూరు శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉన్న అవకాశాల గురించి, చట్టపరంగా ఉన్న వివిధ అనుకూలతలు, అడ్డంకుల గురించి చర్చించారు. జీ.వో నెంబర్ 3 పునరుద్ధరించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై గిరిజనుల, గిరిజన సంఘాల నుంచి అభిప్రాయాలు తీసుకోవాలి సిఎం అధికారులకు సూచించారు. ఈ నేపథ్యంలో తిరిగి ఈ ఉత్తర్వుల ద్వారా లభించే లబ్ధిని గిరిజనులకు తిరిగి అందించేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని... ఇందులో భాగంగా న్యాయ పరమైన అంశాలు, సుప్రీంకోర్టు తీర్పు, గిరిజన హక్కుల పరిరక్షణకు చేపట్టాల్సిన చర్యలను అధ్యయనం చేయాలని సిఎం అన్నారు.

**ముఖ్యమంత్రి ముందు మూడు ఆప్షన్లు :**

జీవో నెంబర్ 3 పునరుద్ధరణపై ప్రస్తుతం ఉన్న మూడు అవకాశాల గురించి అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. మొదటి ఆప్షన్‌గా ఏజెన్సీ గిరిజన ప్రాంతాల్లో 100 శాతం రిజర్వేషన్లు స్థానిక గిరిజనులకు కల్పించడం, రెండవ ఆప్షన్‌గా స్థానిక గిరిజనులకు వారి యెక్క జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వడం, మూడవ ఆప్షన్‌గా సుప్రీంకోర్టు సూచించినట్టు 50 శాతం మించకుండా స్థానిక గిరిజనులకే రిజర్వేషన్లు కల్పించి వారి హక్కులను పరిక్షించడం వంటి అవకాశాలను అధికారులు సిఎం దృూఎష్టికి తీసుకువచ్చారు. దీనిపై సిఎం మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో పూర్తి స్థాయిలో గిరిజనుల హక్కులకు కట్టుబడి ఉన్నామని...ఎన్నికల సమయంలో చెప్పినట్లు జీ.వో నెంబర్ 3 పునరుద్ధరించడం లేదా...అదే స్థాయిలో గిరిజనులకు న్యాయం చేయడానికి కట్టుబడి ఉన్నాం. ఈ విషయంలో జాతీయ స్థాయిలో రాజ్యాంగ, న్యాయ నిపుణులతో కూడా సంప్రదింపులు జరపాలి అని సిఎం అన్నారు. గిరిజనుల జీవన ప్రమాణాలు పెంచేందుకు...విద్య-వైద్య సదుపాయాలు కల్పిస్తూ, ప్రత్యేక పథకాలు అమలు చేస్తున్నామని సీఎం అన్నారు. వారికి న్యాయం చేసేందుకు ఉన్న ఏ ఒక్క అవకాశాన్ని వదులుకునే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

# నర్సుల సేవలు వెలకట్టలేనివి- ఉప ముఖ్యమంత్రి పవన్

**• పిఠాపురం నర్సులతో భేటీ • నర్సుల సమస్యలు పరిష్కరించడానికి ప్రయత్నిస్తా • సైనికులకు ఆస్తి పన్ను మినహాయింపు • కీలక నిర్ణయం తీసుకున్న ప్రభుత్వం • ఎక్స్ వేదికగా పవన్ పోస్టు**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : నర్సుల సేవలు అనన్య సామాన్యమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా పిఠాపురం నియోజకవర్గానికి చెందిన ప్రభుత్వ స్టాఫ్ నర్సులతో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. విశిష్ట సేవలు అందించిన 8 మంది నర్సులను ఉపముఖ్యమంత్రి సత్కరించారు. అనంతరం పవన్ మాట్లాడుతూ వైద్య రంగంలో నర్సులు అందిస్తున్న సేవలు అనన్య సామాన్యమని, ఫ్లోరెన్స్ నైటింగేల్ స్ఫూర్తితో రోగులకు స్వస్థత కలిగేలా వృూఎత్తికి గౌరవాన్ని తీసుకువస్తున్నారని కొనియాడారు. నిస్వార్థంగా వారు అందించే సేవలు వెలకట్టలేనివని అన్నారు. విధి నిర్వహణలో ఎంతో మంది రోగుల ప్రాణాలు కాపాడుతున్న నర్సుల సేవలను ఎవరూ మరిచిపోరని తెలిపారు. మహమ్మారి కరోనా సమయంలో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా నర్సులు చేసిన సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఇక, ఇటీవల సింగపూర్లో తన కుమారుడు మార్క్ శంకర్ పాఠశాలలో సంభవించిన అగ్ని ప్రమాదంలో గాయపడ్డ తర్వాత ఆసుపత్రిలో చేరాడని, అక్కడ నర్సులు చేసిన సేవలు చూసినప్పుడు మరోసారి వారి కష్టం గుర్తుకొచ్చిందని చెప్పారు. అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా వారిని కలవడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని జనసేనాని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నర్సులు తమ సమస్యలను తన దృూఎష్టికి తీసుకొచ్చారని, వాటిని ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ దృూఎష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. భారత రక్షణ దళాల్లో సేవలందిస్తున్న సైనికుల కోసం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్ సహా భారత రక్షణ దళాలకు సేవలందిస్తున్న సైనికులకు ఆస్తి పన్ను మినహాయింపు ఇవ్వనున్నట్టు ప్రకటించింది. సైనికుల పట్ల కృూఎతజ్ఞత సూచకంగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సోషల్ మీడియా వేదికగా తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. సర్కారు తీసుకున్న ఈ నిర్ణయం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృూఎత్వంలో పంచాయతీ రాజ్ శాఖ తీసుకున్న ఈ ముఖ్య నిర్ణయం తీసుకున్నట్టు పవన్ అనౌన్స్ చేశారు. గ్రామ పంచాయతీ పరిధిలోని రక్షణ దళాలకు చెందిన సిబ్బందికి ఆస్తి పన్ను మాఫీ కల్పించనున్నట్టు తెలిపారు. ఇప్పటి వరకు ఈ ప్రయోజనం రిటైర్డ్ సైనికులకు లేదా సరిహద్దుల్లో సేవలు నిర్వహిస్తున్న వారికి మాత్రమే వర్తించేది. అయితే ఇప్పుడు దీనిని మరింత విస్తరించుతూ, దేశ రక్షణలో ఉన్న అన్ని విభాగాల ప్రస్తుత ఉద్యోగులకూ ఈ మాఫీ వర్తింపజేయనున్నట్టు స్పష్టం చేశారు. ఈ ఆస్తి పన్ను మినహాయింవు.. ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్, పారామిలిటరీ దళాలు, సీఆర్పీఎఫ్ వంటి విభాగాలకు వర్తించనుంది. ఇకపై ఈ సౌకర్యం ప్రస్తుతం విధుల్లో ఉన్న సైనికులకు అందుబాటులో ఉండనుంది. వారు ఉన్నత స్థాయిలో ఎక్కడైనా పని చేస్తున్నా సరే, వారికి లేదా వారి భార్యకు కలిపి ఒక్క ఇంటికి ఈ మాఫీ వర్తించనుంది. సైనిక్ వెల్ఫేర్ డైరెక్టర్ సూచనల ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు చెబుతున్నారు.

# ఫ్లోరెన్స్ నైటింగేల్ జయంతి అంతర్జాతీయ నర్సుల దినోత్సవం

**• ఈ సందర్భంగా రాష్ట్రంలో ప్రతి ఏడాది నర్సులకు అవార్డులందిస్తాం • ప్రభుత్వ ఆసుపత్రుల్లో నర్సుల సేవలు అద్వితీయం • చిత్తశుద్ధి, అంకితభావం, కరుణ, సేవ ల కలయికే నర్సింగ్ వృత్తి • ప్రతి ఒక్కరూ హక్కులతోపాటు బాధ్యతలు తెలుసుకోవాలి • సత్యకుమార్ యాదవ్, రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి**




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : చిత్తశుద్ధి, క్రుణ, సానుభూతి, మాన్యుం, అంకిత్భావాలు కలగలిపితేనే నర్సులు అని, ఈ వృూఎత్తిని ఎంచుకున్నందుకు అభినందనలని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. ఫ్లోరెన్స్ నైటింగేల్ జయంతి సందర్భంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని సోమవారం తుమ్మలపల్లి కళా క్షేత్రంలో ఆంధ్ర్ప్రదేశ్ న్రసెస్ మ్రియు మిడ్వైవ్స్ కౌన్సిల్ ఆధ్వ్ర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ న్రసింగ్ వృూఎత్తి చాలా ప్విత్రమైందని, సేవా భావంతో పనిచేస్తేనే ఆ వృూఎత్తికి న్యాయం చేయగలరని అని అన్నారు. దేశ ర్క్షణ సరిహద్దుల్లో సైనికులు ఏవిధంగా పాటుపడతారో న్రసులు కూడా ప్రజల ఆరోగ్యాన్ని రక్షించేందుకు తమ సేవలను ఆవిధంగానే అందిస్తున్నారన్నారు. వైద్య రంగంలో పనిచేస్తున్నవారు సైనికులుకన్నా తక్కువేమీ కాదన్నారు. తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కరోనా సమయంలో వీరు అందించిన సేవలు ప్రతి ఒక్కరూ గుర్తించుకున్నారన్నారు. రోగుల్కు చిరున్వ్వుతో సేవ్లందించి వారిని చిరున్వ్వుతో ఇంటికి పంపించేలా ప్నిచేయాలన్నారు. త్మ ప్విత్ర వృూఎత్తికి న్యాయం చేస్తున్నామా లేదా అనేది ఆత్మ వి్మ్ర్శ చేసుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. నర్సుల సేవలు అనితర సాధ్యమైనవని, నర్సులు సంపదను సృూఎష్టిస్తారని దానికి కారణం మనిషి ఆరోగ్యాన్ని సంరక్షించి వారి జీవిత కాలం పెరగడటమేనన్నారు. సమస్యల పట్ల ఉదాసీనంగా ఉంటే ఫిర్యాదులు వస్తాయన్నారు. ప్రజలకు పటిష్టమైన వైద్యం అందించాల్సిన బాధ్యత మంత్రిగా నాపైన, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పైన ఉందన్నారు. అందుకోసమే బడ్జెట్ లో వైద్య రంగానికి రూ. 20 వేల కోట్లు కేటాయించారన్నారు. హక్కుల్ గురించి మాట్లాడుతున్నవుడు బాధ్యతలను కూడా మర్చిపోకూడదన్నారు. ప్రజలకు మేం జవాబుదారీ కాబట్టి బాధ్యతల నిర్వహణపై ప్రతి ఒక్కరినీ ప్రశ్నిస్తామని, మానవతా దృూఎక్పధంతో కూడా ఆలోచిస్తామన్నారు. నేను బాధ్యతల గురించి మాట్లాడితే నన్నే ప్రశ్నిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం మానవతా దృూఎక్పధంతో పనిచేస్తుందన్నారు. మా స్థాయిలో మేము సమస్యలు పట్ల సానుకూలంగా ఉంటూ, క్షేత్ర స్థాయికి వెళ్లి పరిశీలిస్తున్నా, క్షేత్ర స్థాయికి వెళ్లటంలేదనే విమర్శలు చేస్తున్నారన్నారు. ఇవన్నీ వాస్తవాలు కాదని వారికి కూడా తెలుసునన్నారు. ఇటీవల ఒక ఉద్యోగి నన్ను బెదిరిస్తూ నాకు కామెంట్ పెట్టారని, అదే గత ప్రభుత్వం అయితే ఆయన్ను ఉద్యోగం నుంచి తొలగించేదన్నారు. నేను అలా చేయలేదని, కాని మేము అలాంటి వారికి కౌన్సిలింగ్ ఇస్తామన్నారు. ఇటీవల అనంతపురంలో బేబీ మిస్సింగ్ లో మీడియా లో వచ్చిన వార్తలు వల్ల నర్సు మీద చర్యలు తీసుకోవాల్సి వచ్చిందని, నిజం తెలుసుకుని తర్వాత సరిచేసామన్నారు. ఏపీ లో నర్సింగ్ కౌన్సిల్ లో రాష్ట్ర విభజన తరువాత 1,20,000 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారు. గత ప్రభుత్వం చెప్పిన జీరో వేకెన్సీ పాలసీలో డొల్లతన మేం బయటపెట్టామన్నారు. రాబోయే రోజుల్లో కాంట్రాక్ట్ పద్ధతిలో 5,300 నర్సింగ్ ఖాళీలను భర్తీ చేస్తామన్నారు. ప్రతీ సంవత్సరం 2,600 మంది ఇతర దేశాల్లో నర్సింగ్ ఉద్యోగాల కొరకు రిజిస్టర్ చేసుకుంటున్నారన్నారు. ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ తో ఎంవోయూ చేసుకుని 8 విదేశీ భాషలు వారికి నేర్పిస్తామన్నారు. దీనివల్ల మన వాళ్లు విదేశాల్లో కూడా నర్సుల ఉద్యోగాల ద్వారా సేవలు అందించే అవకాశం ఏర్పడుతుందన్నారు. సరైన అర్హత లేని నర్సులు ఎక్కడా ఉండకూడదని ఈ విధంగా వృూఎత్తి నైవుణ్యం లో కూడా శిక్షణను అందిస్తామన్నారు. వుట్టగొడుగుల్లా వుట్టుకొస్తున్న నర్సింగ్ కాలేజీలను గుర్తించి చర్యలు తీసుకుంటామన్నారు. నర్సింగ్ రిజిస్ట్రేషన్ ను ఆన్ లైన్ లో ఇంటి వద్ద నుంచే నమోదు చేసుకునేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. వైద్య రంగంలో పని చేసే వారికి కూడా సమస్యలు ఉంటాయని, వారికి కూడా కుటుంబాలు ఉంటాయని గుర్తించాలన్నారు. 11 నెలల కాలంలో కూటమి ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల ప్రభుత్వ ఆసుపత్రుల్ సేవలపై సంతృూఎప్తి సూచీ 40 శాతం నుంచి 75 శాతానికి చేరిందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చిన రోగులను నవ్వుతూ ఆహ్వానించి, వైద్యం అందించి, సంతోషంగా పంపించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కిడ్నీ, కాలేయ సంబంధిత వ్యాధులు పెరిగిపోయాయన్నారు. న్యూరాలజీ సమస్యలు కూడా ఎక్కువగా వచ్చాయన్నారు. రాబోయే ఐదు సంవత్సరాలలో ఇంకా కాలేజీల్లో సీట్లు పెరుగుతాయన్నారు. విద్యార్థుల రిక్వైర్మెంట్లు నేషనల్ మెడికల్ కౌన్సిల్ దృూఎష్టికి తీసుకెళతామన్నారు. రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా న్రసింగ్ రంగంలో అత్యంత ప్రతిభ క్నబ్రిన ఐదుగురు నర్సులకు ఫ్లోరెన్స్ నైటింగేల్ అవార్డులు ఇచ్చామన్నారు. న్రసింగ్ రంగంలో సేవ్ని ప్రోత్సహించేందుకు భ్విష్యత్తులోనూ ఈ అవార్డులను ప్రదానం చేస్తామన్నారు. ప్రతి ఏడాది 34 వేల మంది నర్సులు చదువుకుని బయటకు వస్తున్నారన్నారు. ముందుగా ఫ్లోరెన్స్ నైటింగేల్ చిత్ర పటానికి మంత్రి సత్యకుమార్ యాదవ్, అధికారులు పూలమాలలు అర్పించారు. మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ డీ.ఎస్.వీ.ఎల్. నర్సింహమ్ మాట్లాడుతూ నర్సుల ఉద్యోగ అవకాశాల్లో మెరుగుదల కోసం విదేశీ భాషల్లో శిక్షణను అందించనున్నామన్నారు. దీనివల్ల గ్లోబల్ గా మన వాళ్లు నర్సుల పోస్టులను అందుకోగలరన్నారు. కార్యక్రమంలో మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ (అకడమిక్) డాక్టర్ రఘునందనరావు, ఆంధ్రప్రదేశ్ నర్సెస్ అండ్ మిడ్ వైవ్స్ కౌన్సిల్ రిజిస్ట్రార్ కే. సుశీల, అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డీ. వెంకటేశ్వరరావు, ట్రైన్డ్ నర్సెస్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా మాజీ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ జెనీ కెంప్, డిప్యూటీ డైరెక్టర్ (నర్సింగ్) ఎస్. జ్యోతి, నర్సింగ్ కళాశాలల విద్యార్థినులు తదితరలు పాల్గొన్నారు.

# గండికోటకు మహర్దశ..

**• నాలుగు ఎకరాల విస్తీర్ణంలో ప్రీమియం టెంట్ సిటీ ఏర్పాటు • ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం..! • ఏపీలో ఆరు టెంట్ సిటీలు • అందులో గండికోట ఒకటి • టూరిజం ద్వారా ఆదాయం పెంచుకునే ప్రయత్నంలో ఏపీ ప్రభుత్వం**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలో టూరిజం అభివృూఎద్ధికి ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోంది. పర్యాటక రంగాన్ని అభివృూఎద్ధి చేసి, తద్వారా ప్రభుత్వ ఆదాయాన్ని పెంచుకోవాలని భావిస్తోంది. ఈ క్రమంలోనే రాష్ట్రంలో ఆరు ప్రాంతాల్లో టెంట్ సిటీలు ఏర్పాటు చేయాలని ప్రణాళికలు రచిస్తోంది. అరకు, గండికోట సహా ఆరు ప్రాంతాల్లో టెంట్ సిటీలు ఏర్పాటు చేయాలని ఏపీ టూరిజం ప్రణాళికలు రచిస్తోంది. గండికోటలో సుమారుగా నాలుగు ఎకరాల్లో ప్రీమియం టెంట్ సిటీ ఏర్పాటు కోసం ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. మూడు ఎకరాల్లో టెంట్ సిటీ, మిగతా ప్రదేశంలో పార్కింగ్ ఏర్పాట్లు, కెఫెటేరియా, ఇతర్రతా మౌలిక సదుపాయాలు కల్పించనున్నారు. రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని ప్రోత్సహించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది. పర్యాటక ప్రాంతాలు, దర్శనీయ స్థలాలలో మౌలిక వసతులను అభివృూఎద్ధి చేయడం ద్వారా సందర్శకులను ఆకర్షించాలని భావిస్తోంది. ఇందుకోసం హోంస్టేల వంటి సరికొత్త ఆలోచనలు చేస్తోంది. పొడవైన సముద్ర తీరంతో పాటుగా రాష్ట్రంలోని చారిత్రక, ఆధ్యాత్మిక స్థలాలను అభివృూఎద్ధి చేసి పర్యాటక రంగాన్ని కొత్త వుంతలు తొక్కించేందుకు సరికొత్త ఆలోచనలు చేస్తోంది. ఇటీవేలే పర్యాటక శాఖపై సమీక్షించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. పర్యాటక రంగం అభివృూఎద్ధికి పలు ఆదేశాలిచ్చారు. ఈ క్రమంలోనే గండికోటలో టెంట్ సిటీ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన తెరపైకి వచ్చింది. వైఎస్ఆర్ జిల్లా జమ్మలమడుగుకు 15 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది గండికోట. పెన్నా నది ఒడ్డున ఈ చారిత్రక స్థలాన్ని ఎంతో మంది పర్యాటకులు సందర్శిస్తూ ఉంటారు. ఈ క్రమంలోనే గండికోటలో మౌలిక వసతులు అభివృూఎద్ధి చేయాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. భారతదేశ గ్రాండ్ కాన్యన్‌గా పిలవబడే గండికోటలో రంగనాథస్వామి ఆలయం, మాధవరాయస్వామి ఆలయం, విజయ నగర రాజుల శైలిని ప్రతిబింబించే కళాత్మక రూపాలు ఉన్నాయి. ధాన్యాగారం, గువ్వల గోపురం, రాయలచెరువు వంటి నిర్మాణాలు గండికోట చారిత్రక ప్రాముఖ్యతను తెలియజేస్తాయి. పెన్నా నది లోయ.. మసీదు వంటి నిర్మాణాలతో గండికోట పర్యాటకులను ఆకర్షిస్తోంది. ఇక్కడ టెంట్లు వేసుకుని ప్రకృూఎతి అందాలను ఆస్వాదించడానికి, ట్రెక్కింగ్ చేయడానికి చాలా మంది పర్యాటకులు ఆసక్తి చూవుతుంటారు.

**జగన్ రెడ్డి.. సొంత జిల్లాకే న్యాయం చేయలేవా: పవన్ కళ్యాణ్**

ఈ క్రమంలోనే గండికోటలో టెంట్ సిటీ ఏర్పాటు చేయాలని ఏపీ పర్యాటకశాఖ ఆలోచిస్తోంది. ఇదే విషయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో జరిగిన సమీక్షా సమావేశంలోనూ అధికారులు వివరించారు. అరకు, గండికోటతో పాటుగా రాష్ట్రంలోని ఆరు చోట్ల 180 గుడారాలతో టెంట్ సిటీలు ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్నట్లు తెలిపారు.

# లింగమార్పిడి చేసుకున్న వారికీ రేషన్ కార్డులు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : దేశంలో తొలిసారిగా లింగమార్పిడి చేసుకున్న వారికీ రేషన్ కార్డులు ఇస్తున్నట్లు మంత్రినాదెండ్ల మనోహర్ తెలిపారు. అలాగే ఒంటరి మహిళలు మాదిరిగానే ఒంటరి వురుషులకూ కార్డులు మంజూరు చేస్తామన్నారు. రాష్ట్రంలో 1,46,21,223 రేషన్ కార్డులు ఉండగా, కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల వాటి సంఖ్య పెరుగుతుందని చెప్పారు. కార్డుల కోసం ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లక్కర్లేదని, వాట్సాప్ గవర్నెన్స్ సేవలను వినియోగించుకోవాలని నాదెండ్ల కోరారు.

# ఇరిగేషన్ పనులకు రూ.344 కోట్లు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఇరిగేషన్ పనులు, నిర్వహణ, మరమ్మత్తుల కోసం రూ. 344 కోట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు విడుదల చేశారని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. అవసరమైన చోట్ల 7 రోజుల వ్యవధితో షార్ట్ టెండర్లను పిలవడానికి ప్రభుత్వం అనుమతిచ్చిందని అన్నారు. సోమవారం ఓ అండ్ ఎం పనులపై ఇరిగే షన్ అధికారులతో, మంత్రి నిమ్మల రామానాయుడు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశానికి స్పెషల్ చీఫ్ సెక్రటరీ సాయి ప్రసాద్, కడా కమిషనర్ రాంసుందర్ రెడ్డి, ఈఎన్సీ వెంకటేశ్వరావు, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సీఈలు, ఎస్ఈలు, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడారు. సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణ, మరమ్మతు పనులను చేపట్టడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. 2025 ఖరీఫ్ ప్రారంభానికి ముందు నీటిపారుదల వ్యవస్థలను సాధారణ స్థితికి తీసుకురా వాలని ఆదేశించారు. గేట్లు, షట్టర్లు, వంటి మెకానికల్ పనులను తప్పనిసరిగా అసిస్టెంట్ ఇంజనీర్ పరిశీలించి, సక్రమంగా పనిచేసే స్థితిలో ఉన్నాయనే ధ్రువీకరణ పత్రాన్ని, చీఫ్ ఇంజనీర్‌కు ఇవ్వాలని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. సాగు నీటి సంఘాల ఆధ్వర్యంలో, వారి పరిధిలోని పనులను, మే నెలాఖరుకు పూర్తిచేయాలని మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశించారు. పనులను సకాలంలో పూర్తిచేయడానికి చీఫ్ ఇంజనీర్లు, సూపరింటెండెంట్ ఇంజనీర్లు నిరంతరంగా పర్యవేక్షణ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అన్ని పనులూ, సీజన్ మొదలయ్యే నాటికి పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. గతంలో మాదిరిగా కాకుండా మే చివరి నాటికి, అన్ని అత్యవసర పనులు, నాణ్యతతో పూర్తి చేయాలని మంత్రి నిమ్మల రామానాయుడు నిర్దేశించారు.

# ఏపీలో గెస్ట్ లెక్చరర్లకు జీతాలు పెంపు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉద్యోగులకు తీపికబురు వినిపించింది. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పనిచేసే గెస్ట్ లెక్చరర్లకు భారీగా వేతనాలు పెంచింది. గెస్ట్ లెక్చరర్లకు ఇప్పటి వరకూ గంటకు 100 రూపాయలు చొప్పున గరిష్ఠంగా నెలకు రూ.10000 జీతంగా అందించేవారు. అయితే ఈ మొత్తాన్ని పెంచాలని గత కొన్నేళ్లుగా వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే గంటకు రూ.375 చొప్పున నెలకు గరిష్ఠంగా రూ.27 వేలు చొప్పున గెస్ట్ లెక్చరర్లకు జీతం అందించాలని ఏపీ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పనిచేసే గెస్ట్ లెక్చరర్లకు జీతాలు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. గెస్ట్ ఫ్యాకల్టీకి జీతాల పెంపుపై ఇప్పటికే నిర్ణయం తీసుకోగా.. సోమవారం దీనికి సంబధించిన ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో గెస్ట్ లెక్చరర్లుగా పనిచేస్తున్న వారికి గంటకు రూ.150 చొప్పున నెలకు రూ.10,000 వరకూ జీతంగా చెల్లిస్తున్నారు. అయితే దీనిని పెంచాలంటూ గత కొన్నేళ్లుగా గెస్ట్ లెక్చరర్లు కోరుతున్నారు. ఈ నేపథ్యంలోనే గంటకు రూ.375 వరకూ పెంచుతూ.. గరిష్ఠంగా నెలకు రూ.27,000 చెల్లించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల నిర్ణయించింది. తాజాగా దీనికి సంబంధించిన ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ ఆదేశాలు తక్షణమే అమల్లోకి వస్తాయని ఉత్తర్వుల్లో పేర్కొంది. మరోవైపు పీజీ పూర్తి చేసిన వారిని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో గెస్ట్ లెక్చరర్లుగా తీసుకుంటూ ఉంటారు. పోస్టుల భర్తీకి ప్రభుత్వం రికట్‌మెంట్ నిర్వహిస్తుంది. పీజీలో 60% మార్కులతో ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులు కాగా.. ఏపీసెట్, యూజీసీ నెట్, పీహెచ్‌డీ చేసిన వారికి ప్రాధాన్యత ఉంటుంది. ఇంటర్వ్యూలు, డెమో లెక్చర్ ఆధారంగా ఎంపిక జరుగుతుంది. గెస్ట్ లెక్టరర్ల పోస్టుల కోసం సంబంధిత కళాశాలల ప్రిన్సిపాల్‌లు, లేదా అధికారిక వెబ్‌సైట్‌ల ద్వారా నోటిఫికేషన్‌లను పరిశీలించి, అవసరమైన డాక్యుమెంట్లతో ఇంటర్వ్యూకు హాజరుకావాల్సి ఉంటుంది. ఇంటర్వ్యూలు, డెమో లెక్చర్లు ద్వారా ఎంపిక చేస్తారు. అయితే గెస్ట్ లెక్చరర్లకు అందించే వేతనం తక్కువగా ఉందని.. దీనిని పెంచాలంటూ జూనియర్ కాలేజీల్లో పనిచేసే గెస్ట్ ఫ్యాకల్టీ గత కొన్నేళ్లుగా డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పనిచేసే గెస్ట్ లెక్చరర్లకు వేతనం పెంచాలని టీడీపీ కూటమి ప్రభుత్వం ఇటీవల నిర్ణయించింది.

# టైప్ రైటింగ్ మరియు షార్ట్ హ్యాండ్ పరీక్షల తేదీలను ప్రకటించిన శిక్షణ బోర్డు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : టైవురైటింగ్ మరియు షార్ట్ హ్యాండ్ పరీక్షల తేదీలను ప్రకటించినట్లు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంకేతిక విద్య మరియు శిక్షణ బోర్డు కార్యదర్శి జి.వి.రామచంద్ర రావు, సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. షార్ట్ హ్యాండ్ పరీక్షను ఈ ఏడాది జూలై 12 మరియు 13వ తేదిలలో, టైప్ రైటింగ్ పరీక్షను, ఈ ఏడాది జూలై 19 మరియు 20 వ తేదిలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించిన నోటిఫికేషన్ ను మే నెల చివరి వారంలో జారిచేయనున్నట్లు ఆయన చెప్పారు.

# సులభంగా శ్రీవారి దర్శనం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఇండియా-పాకిస్తాన్ యుద్ధం ప్రభావం తిరుమలపై కూడా పడింది. ప్రతీ వేసవిలో భక్తుల రాకతో తిరుమల కిటకిటలాడుతుంది. పాఠశాలలకు, కళాశాలలకు సెలవులకు తోడు ప్రభుత్వ ఉద్యోగులు కూడా సెలవులు పెట్టి మరీ తిరుమలలోని శ్రీవారిని దర్శించుకోవడం సర్వసాధారణంగా జరుగుతుంది. ఈ సారి వేసవి సెలవుల్లో రద్దీ పెరుగుతుందనే అంచనాలతో టీటీడీ అధికారులు భారీ ఏర్పాట్లు చేసారు. బ్రేక్ దర్శనాలను రద్దు చేసారు. జూలై 15వ తేదీ వరకు సిఫారసు లేఖలను అనుమతించమని వెల్లడించారు. అయితే, టీడీపీ అంచనా లు తప్పుతున్నాయి. వేసవి రద్దీ ఆశించిన స్థాయిలో లేదు. దర్శన క్యూ లైన్లు కొన్ని సందర్భాల్లో ఖాళీగా కనిపిస్తున్నాయి. అనూహ్యంగా వారం రోజులుగా శ్రీవాణి దర్శన టికెట్లు సైతం మిగిలి పోవటం ఆశ్చర్యకరంగా మారుతోంది. తిరుమలలో ఈ సారి వేసవి సెలవుల్లో భిన్న పరిస్థితి కనిపిస్తోంది. ప్రతీ ఏటా వేసవి లో తిరుమల భక్తులతో రద్దీగా ఉంటుంది. ఈ సారి అదే అంచనాలతో టీటీడీ ముందస్తు చర్యలను చేపట్టింది. వీఐపీ లేఖలను రద్దు చేసింది. ప్రోటోకాల్ పరిధిలోని వ్యక్తులకే బ్రేక్ దర్శనాలను పరిమితం చేసిం ది. అటు ఆపరేషన్ సింధూర్ తో అంచనాలు తారు మారు అయ్యాయి. ప్రతీ వేసవిలోనూ దర్శనా నికి భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లోని కంపార్టుమెంట్లతో పాటు క్యూ లైన్లు కిలో మీటర్ల మేర వ్యాపిస్తాయి. ఈ ఏడాది మాత్రం భక్తుల రద్దీ సాధారణంగానే ఉంది. గతేడాది ఎన్నికల నేపథ్యంలో మే 1 నుంచి 10వ తేదీ వరకు 7,04,760 లక్షల మంది శ్రీవారిని దర్శించుకోగా, ఈ సారి కూడా అదే సంఖ్యలో 7,04,689 మంది శ్రీవారిని దర్శనం చేసుకున్నారు. మిగిలిన దర్శన టికెట్లు సాధారణంగా తిరుమల శ్రీవారి దర్శన టోకెన్లు ఆన్ లైన్ తో పాటుగా ఆఫ్ లైన్ లో భక్తులు పోటీ పడి మరీ దక్కించుకుంటారు. నిమిషాల వ్యవధిలో టికెట్లు పూర్తి అవుతాయి. అయితే, తాజాగా తిరుమల శ్రీవాణి ట్రస్ట్ దర్శన టికెట్లకు ఆదరణ తగ్గినట్లు కనిపిస్తోంది. వారం రోజులుగా శ్రీవాణి ట్రస్ట్ దర్శన టికెట్లు భారీగా మిగిలిపోతున్నట్లు తెలుస్తోంది. గడచిన ఆరు రోజుల్లో ఏకంగా 4,113 టికెట్లు మిగిలిపోయాయి. కాగా టీటీడీ రోజుకు 1500 శ్రీవాణి ట్రస్ట్ దర్శన టికెట్లు కేటాయిస్తోంది. వేసవి లో శ్రీవాణి టికెట్ల కోసం రద్దీ ఎక్కువగా ఉండేది. ఈ సారి మాత్రం పరిస్థితి భిన్నంగా కనిపిస్తోంది. అదే సమయంలో తిరుమలలో సాధారణ రద్దీ కొనసాగుతుండటంతో దర్శనం సైతం త్వరగానే అందు తోందని భక్తులు చెబుతున్నారు. యుద్ధం ఎఫెక్ట్ అయితే, టీటీడీ వేసవి రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేసినా.. అంచనాలు తప్పాయి. ఈ ఏడాది వేసవి సెలవుల్లో రద్దీ పెరగకుండా సాధారణంగానే ఉండటానికి ఆపరేషన్ సింధూర్.. తదనంతర పరిణామాలే కారణంగా టీటీడీ అధికారులు భావిస్తున్నారు.



# వైద్యరంగంలో నర్సుల సేవలు అమోఘం : డైరెక్టర్ కమలాకర్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రపంచ నర్సుల దినోత్సవం సందర్భంగా రాందేవరావ్ ఆసుపత్రిలో ఇంటర్నేషనల్ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆరోగ్య పరిరక్షణ విభాగంలో నర్సుల పాత్ర అత్యంత కీలకమైనది. నర్సులు అందించే సేవలు దైవీకమైనవి. అందువల్ల నర్సింగ్ వృత్తిని నోబెల్ ప్రొఫెషన్ అంటారు. ఈ నర్సులను సత్కరించడం అంటే దేవుడిని సత్కరించడంతో సమానం. ఇలాంటి విషయాల్లో రాందేవరావ్ ఆసుపత్రి ఎప్పుడు ముందుంటుంది. గత 17 సంవత్సరాలుగా ఇంటర్నేషనల్ నర్సింగ్ దినోత్సవాన్ని అత్యంత ఉన్నతంగా, వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లక్ష్మీ కమలాకర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి, హార్టికల్చర్ మరియు రేఖ తెరపి గ్రాండ్ మాస్టర్ ముఖ్య అతిథులుగా విచ్చేసి ఈ కార్యక్రమానికి మరింత వన్నె తెచ్చారు. రాందేవరావ్ ఆసుపత్రిలోని నర్సులు అందరు కూడా ఒక ఫ్లోరెన్స్ నైటింగేల్, ఒక మదర్ థెరిస్సా, ఒక సిస్టర్ నిర్మల ను ఆదర్శంగా తీసుకొని నర్సులు వాళ్ల అడుగుజాడల్లో నడవాలని మెడికల్ డైరెక్టర్ డా. కమలాకర్ అన్నారు. మన భారతీయ సాంప్రదాయం ప్రకారం పెద్దల్ని గౌరవించడం అనేది ఒక ఆచారం. అందులో భాగంగా విశ్రాంతి నర్సులైన సిస్టర్స్ రాహేల్, కమల చార్లెస్, సరస్వతి గారిని, నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ అర్చన మోరే గారిని ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఫ్లోరెన్స్ నైటింగేల్ ప్లెడ్జ్ ను రాందేవ్ అసిస్టెంట్ నర్సింగ్ సువరింటెండెంట్ పి.శోభ రాణి అందరితో విజయవంతంగా చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి నర్సులను, శివానంద రిహాబిలిటేషన్ నర్సులను, కుముదుని దేవి నర్సింగ్ కాలేజ్ సిబ్బందిని, విద్యార్థినిలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని ఆసుపత్రి డాక్టర్లు, స్పెషల్ డాక్టర్లు, అడ్మినిస్ట్రేషన్ సిబ్బంది అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని ఆసుపత్రి సీఈవో యోబు తెలిపారు.

# నం.1 రాష్ట్రంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం

**● తెలంగాణాకు బ్రాండ్ అంబాసడర్లుగా మారండి ● సాఫ్ట్‌వేర్, లైఫ్‌సైన్సెస్ రంగాల్లో జీసీసీ హబ్‌గా హైదరాబాద్ ● ఏఐ-రెడీ డేటా సెంటర్లు, తయారీ రంగాలకు కేంద్రంగా మారిన మహానగరం ● కొత్తగా రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు, లక్షకు పైగా ఉద్యోగాల సృష్టి ● ప్రపంచస్థాయి కార్యక్రమాలను నిర్వహించాలని ప్రభుత్వం యోచన ● రాష్ట్రంలోసమతుల్యంగా సాగుతున్న అభివృద్ధి, పెట్టుబడులు, ఉద్యోగాల కల్పన, సంక్షేమం ● సొనాటా సాఫ్ట్ వేర్ సంస్థ నూతన ఫెసిలిటీ సెంటర్‌ను ప్రారంభించిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**



తెలంగాణ బ్యూరో\ప్రతినిధిః సాఫ్ట్‌వేర్, లైఫ్‌సైన్సెస్ రంగాల్లో హైదరాబాద్ జీసీసీ హబ్‌గా మారిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని నానక్‌రామ్ గూడలో సొనాటా సాఫ్ట్‌వేర్ సంస్థను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఏఐ-రెడీ డేటా సెంటర్లు, తయారీ రంగాలకు హైదరాబాద్ కేంద్రంగా మారిందన్నారు. కొత్తగా రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు, లక్షకు పైగా ఉద్యోగాలు సృష్టించినట్లు చెప్పారు. మరిన్ని ప్రపంచ స్థాయి కార్యక్రమాలను నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, పెట్టుబడులు, ఉద్యోగాల కల్పన, సంక్షేమం సమతుల్యంగా సాగుతున్నాయని వివరించారు. హైదరాబాద్ మహానగరం సాఫ్ట్‌వేర్ రంగంలో, లైఫ్ సైన్సెస్ రంగంలో ఇంకా అనేక రంగాల్లో జీసీసీ (గ్లోబల్ కేపబిలిటీ సెంటర్)కు హబ్‌గా మారిందని, అలాగే ఏఐ-రెడీ డేటా సెంటర్లు, తయారీ రంగాలకు కేంద్రంగా మారిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మైక్రోసాఫ్ట్, కాగ్నిజెంట్, హెసీఎల్ టెక్, ఇన్ఫోసిస్, విప్రో వంటి ఐటీ దిగ్గజాలు తమ క్యాంపస్‌లను విస్తరిస్తున్నాయని అన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, సీనియర్ సిటిజన్ల సంక్షేమం కోసం పనిచేస్తూనే. పరిశ్రమలకు మద్దతు ఇస్తూ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేస్తోందన్నారు. డిసెంబర్ 2023 నుంచి ఇప్పటి వరకు రాష్ట్రానికి కొత్తగా రూ. 3 లక్షల కోట్ల పెట్టుబడులు, 1 లక్షకు పైగా ఉద్యోగాలు సృష్టించామని 2025లో దావోస్‌లో తెలంగాణ రూ. 1.78 లక్షల కోట్ల పెట్టుబడులు రాబట్టి నంబర్ 1 రాష్ట్రంగా నిలిచిందని చెప్పారు. దేశీయంగా, అంతర్జాతీయంగా పెట్టుబడుల ఆకర్షణలో అగ్రస్థానంలో ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం పోలీసింగ్, శాంతి భద్రతలు, ద్రవ్యోల్బణ నిర్వహణ, ఉద్యోగ సృష్టి, పన్ను వసూళ్లలో నంబర్ వన్‌గా ఉందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. 66 లక్షల మంది మహిళలకు స్వయం సహాయక బృందాల ద్వారా సాధికారత, రాజీవ్ యువ వికాసం ద్వారా యువత వ్యాపారాలు, స్వయం ఉపాధికి అవసరమైన నిధులు ప్రభుత్వం అందిస్తోందన్నారు. హైదరాబాద్ ట్రాఫిక్ ఫోర్స్‌లో ట్రాన్స్‌జెండర్స్, స్వచ్ఛంద సేవకులను నియమించిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందన్నారు. డ్రై పోర్టు నిర్మాణం, ఆంధ్రప్రదేశ్ సముద్ర ఓడరేవుతో అనుసంధానం, ఫ్యూచర్ సిటీలో ఏఐ నగరం, యంగ్ ఇండియా స్కిల్స్, స్పోర్ట్స్ యూనివర్సిటీలు, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం జరుగుతోందన్నారు. ప్రపంచంలోనే గొప్ప ఈవెంట్లలో ఒకటిగా పేరుపొందిన మిస్ వరల్డ్ పోటీలు హైదరాబాద్‌లో జరుగుతున్నాయని, ఇంకా మరిన్ని ప్రపంచ ఈవెంట్‌లను తెలంగాణ ప్రభుత్వం ప్లాన్ చేస్తోందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణ రైజింగ్ కార్యాచరణ ద్వారా ఆర్థికాభివృద్ధి, పెట్టుబడులు, ఉద్యోగాలు, మౌలిక సదుపాయాలు, సంక్షేమం సమతుల్యంగా సాగుతోందన్నారు. ఒక ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా ఎదగడంలో, హైదరాబాద్‌ను అత్యద్భుత నగరంగా మార్చడంలో అందరి సహకారం కోరుతున్నా మన్నారు. హైదరాబాద్‌కు బ్రాండ్ అంబాసడర్లుగా మారాలని పిలుపిస్తూ.. మన విజయాలను ప్రపంచానికి చూపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

# కొంగు బంగారంగా ఎల్లమ్మ తల్లి ఆశీర్వాదం



**● శ్రీ రేణుక ఎల్లమ్మ ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేశాం ● కాకతీయుల కాలం నాటి నుండి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ నుండి హుస్నాబాద్ ఎల్లమ్మ కీ చరిత్ర ఉంది ● భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకున్నాం ● హుస్నాబాద్ శ్రీ రేణుక ఎల్లమ్మ ఉత్సవాల్లో మంత్రి పొన్నం**

తెలంగాణ బ్యూరో\ప్రతినిధిః శ్రీ రేణుక ఎల్లమ్మ ఆశీర్వాదం అందరి మీద ఉండాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అమ్మవారిని కోరుకున్నారు. సోమవారం హుస్నాబాద్ శ్రీ రేణుక ఎల్లమ్మ ఉత్సవాల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. వైశాఖ పౌర్ణమి నుండి హుస్నాబాద్ ఎల్లమ్మ ఉత్సవాలు బోనాలు ప్రారంభమయ్యాయి. మళ్ళీ పౌర్ణమి వరకు జరిగే ఉత్సవాలు లక్షలాది మంది పాల్గొని అంగరంగ వైభవంగా జరుపుకుంటున్నారు. హుస్నాబాద్ నాయకులు ప్రజలంతా మీకు ఆతిథ్యం ఇచ్చి ఇందులో భాగస్వామ్యం అవుతున్నారు. ప్రభుత్వం పక్షాన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. ఈ ప్రాంత ప్రజలకు కొంగు బంగారం గా ఎల్లమ్మ తల్లి ఆశీర్వాదం ఇస్తుంది. అమ్మవారి ఆశీర్వాదం అందరి మీద ఉండాలి..ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేశాం. కాకతీయుల కాలం నాటి నుండి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ నుండి హుస్నాబాద్ ఎల్లమ్మ కీ చరిత్ర ఉంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకున్నాం. హుస్నాబాద్ నియోజకవర్గం అంతా మంచిగా ఉండాలని కోరుకున్న. ఎల్లమ్మ ఉత్సవాలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటామని బోనాలు ,పట్నాలు , ఒడిబియ్యం కార్యక్రమాలు జరుపుకుంటారు. అందరూ సుభిక్షంగా ఉండాలని ఎల్లమ్మ తల్లి ఆశీర్వాదం అందరి మీద ఉండాలని వేడుకుంటున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

# ఇందిరా గాంధీ ధైర్యాన్ని ప్రపంచం చూసింది

**● 1971లో భారత్- పాక్ మధ్య భయంకర యుద్ధం ● నాటి ప్రధాని ఇందిరమ్మ తీసుకున్న నిర్ణయాలు.. ధైర్యాన్ని యావత్ ప్రపంచం మెచ్చుకుంది ● టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి**




తెలంగాణ బ్యూరో\ప్రతినిధి: ప్రస్తుతం భారత్- పాకిస్తాన్ యుద్ధంపై చర్చ కంటే ఎక్కువ ఇందిరా గాంధీ ఉన్నప్పుడు జరిగిన యుద్ధం గురించే ఎక్కువగా మాట్లాడుతున్నారని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తెలిపారు. 1971లో భారత్- పాక్ మధ్య భయంకర యుద్ధం జరిగింది.. అప్పుడు ప్రధాని ఇందిరమ్మ తీసుకున్న నిర్ణయాలు.. ధైర్యాన్ని యావత్ ప్రపంచం మెచ్చుకుంది.. ఇందిరా గాంధీ యుద్ధం చేసే సమయంలో కూడా ప్రతిపక్షంతో కూడా విమర్శలు రాకుండా చేశారని పేర్కొన్నారు. ఈ మధ్య జరగుతున్న పాకిస్తాన్- ఇండియా మధ్య యుద్ధంతో ఇందిరా గాంధీ జ్ఞాపకం వచ్చిందన్నారు. రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ నిర్ణయాలపై ఇప్పుడు చర్చ జరుగుతుంది అని జగ్గారెడ్డి తెలిపారు. అయితే, అమెరికా అప్పట్లో కూడా యుద్ధం ఆపాలని చూసింది.. కానీ ఇందిరాగాంధీ ఊరుకోలేదని జగ్గారెడ్డి పేర్కొన్నారు. భారతదేశ ప్రజల నిర్ణయంలో తలదూర్చొద్దని బాహాటంగానే చెప్పారు.. తప్పని పరిస్థితిలో పాకిస్తాన్ ప్రధాని తల వంచారు అని గుర్తు చేసుకున్నారు. ఇక, అప్పుడు ఇందిరమ్మను అటల్ బిహారీ వాజ్ పాయ్.. అపర కాళీ అని ప్రశంసించారు.. పార్లమెంట్ లో రాజకీయాలకు అతీతంగా వాజ్ పాయి ఇందిరా గాంధీని పొగిడారు అని చెప్పుకొచ్చారు. కులం, మతం కాదు.. అందరూ ఆమెను అభినందించారని చెప్పుకొచ్చారు. ఇందిరా గాంధీ వస్తున్నారంటే.. మూడు రోజుల ముందే సభ పెట్టే స్థలంలో ప్రజలు ఉండే వారు.. నేను చిన్నగా ఉన్నప్పుడు ఆర్ఎస్ఎస్ శాఖకి పోయేవాడ్ని.. మా ఇంట్లో మా అమ్మ దుర్గా మాత ఫోటో పక్కన ఇందిరా గాంధీ ఫోటో పెట్టి పూజించేది అన్నారు. గొప్ప కోసం కాదు.. నిజాలు కాబట్టి చెవ్తున్నాను అని మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి చెప్పారు. ఇక, ఆ రోజుల్లో ఇందిరా గాంధీ అంటే ఇండియా గాంధీ అని పిలిచే వాళ్లు అని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తెలిపారు. రాహుల్ గాంధీ కుటుంబం చరిత్ర ఇది.. ఇప్పుడు జరుగుతున్న యుద్ధంపై కంటే ఎక్కువ చర్చ ఇందిరమ్మ చేసిన యుద్ధం గురించి మాట్లాడుతున్నారు. కాగా, బీజేపీ మాట్లాడే దానికి తోక, తొండం ఉండదు.. బీజేపీ వాళ్లకు ఏడ్వడం ఎక్కువ, చేయడం తక్కువని సెటైర్లు వేశారు. అమెరికా వద్దంటే ఇప్పుడున్న బీజేపీ ప్రభుత్వం ఎందుకు యుద్ధం ఆపిందని ప్రశ్నించారు. మరోవైపు, బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ సీఎం రేవంత్ ని విమర్శించడం అంటే కాంగ్రెస్ పార్టీని తిట్టినట్లేనని చెప్పుకొచ్చారు.

# మాయ మాటలు వద్దు : బీసీల్లో ఆర్థికాభివృద్ధి జరగాలి

**● ప్రతీ బీసీ పారిశ్రామిక వేత్తగా ఎదగాలి ● రాజీవ్ యువ వికాసం సబ్సిడీ రుణాలు దరఖాస్తు దారులందరికి ఇవ్వాలి ● గత బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీలకు ఒరగబెట్టిందేమీ లేదు ● కాంగ్రెస్ ప్రభుత్వం అయినా..బీసీలకు న్యాయం చేయాలి ● 13 బీసీ సంఘాల సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్**



తెలంగాణ బ్యూరో\ప్రతినిధిః కాంగ్రెస్ ప్రభుత్వం మాయ మాటలు చెప్పి కాలం వెల్లదీయాలని చూస్తే ప్రజల తిరుగుబాటు తప్పదని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. బీసీలు ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందన్నారు. ఒక వైపు సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర ఖజానా ఖాళీ అంటూ నే..రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా సబ్సిడీ రుణాలు ఇస్తామని ప్రకటించడంతో ప్రజల్లో అయోమయం నెల కొంద న్నారు. సంపద సృష్టించడానికి అనేక మార్గాలు ఉన్నాయన్న సంగతి పాలకులకు తెలియదా అని మండిపడ్డారు. సోమవారం రాజీవ్ వికాస్ పథకం క్రింది యిచ్చే సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసిన ప్రతి ఒక్క దరఖాస్తు దారునికి ఇవ్వాలని 13 బి.సి సంఘాలు డిమాండ్ చేశాయి. నిరుద్యోగ జేఏసీ ఛైర్మన్ నీలం వెంకటేశ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర బీసీ ఐక్య వేదిక అధ్యక్షుడు అనంతయ్య, రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షుడు సి.రాజేందర్ తదితర నేతలు పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ అనేక షరతులు విదించి సంఖ్యను తగ్గించిడానికి చేసే ప్రయత్నాలు విరమించుకోవాలని కోరారు. బడ్జెటు 6వేల కోట్లు నుండి 15వేల కోట్లుకు పెంచాలని కోరారు. ఈ పథకం చాలా ముఖ్యమైనది. గత ఎన్నికలలో నిరుద్యోగ యువత బిఆర్ఎస్ ప్రభుత్వ అన్యాయం చేసిందన్ని ఓడించారు. నిరుద్యోగ యువత ఆశలు ఆడియశాలు చేయరాదన్ని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన రాజీవ్ యో వికాసం పథకంలో గ్రామీణ ప్రాంతాలలోని నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు 50వేలు, లక్ష, 2 లక్షలు, 3 లక్షలు 4 లక్షల రుణాలను సబ్సిడీ కింద ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఇప్పటికే దీనికి సంబంధించి తెలంగాణ రాష్ట్రంలో 16 లక్షల 25 వేల 441 దరఖాస్తులు యువత నుంచి వచ్చాయి. దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఆరువేల కోట్లను, ఐదు లక్షల మంది నిరుద్యోగ సువతకు స్వయం లకు కేటాయిస్తున్నామని స్వయంగా ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క గారు ప్రకటించారు. అయితే ఈ పథకంలో ఉపాధి పథకాలకు గందరగోళం పరిస్థితి ఏర్పాటు అయినట్టు ఫిర్యాదులు అందుతున్నాయి. జిల్లా స్థాయిలో మండల స్థాయిలో వెరిఫికేషన్ల పేరిట నిరుద్యోగ యువతను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఒకటి రెండుసార్లు కాకుండా మళ్లీమళ్లీ వెరిఫికేషన్ పేరిట యువతను మండల జిల్లా కార్యాలయాలకు రమ్మని అధికారులు ఫోన్లు చేస్తూ నియోజకవర్గస్థాయిలో ఎమ్మెల్యేలే ఈ పథకానికి అర్హులను స్కోర్ అనే కొత్త షరతును విధించడం ద్వారా 40% కార్యాలయాల చుట్టూ తిప్పుతున్నారు. కానీ ప్రభుత్వం రని ప్రభుత్వం ఇప్పటికే చెప్పింది. దీనికి తోడు తెలుస్తారని దరఖాస్తులు లక్షలలో దాదావుగా సగం అప్లికేషన్లు సి బిల్లు కండిషన్ ద్వారా దీనికి తోడు కొత్తగా సిబిల్ ది అంటే 16 ఇప్పటికి తిరస్కరణకు గురైనట్టుగా తెలుస్తుంది. ద్వారా తిరస్కరించారని తెలుస్తుంది. ఇందులో ముఖ్యంగా బీసీలకు చెందిన 5,35,666 దరఖాస్తులలో సగం దరఖాస్తులు తిరస్కరించినట్టుగా తెలుస్తుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం ఒకపక్క అవకాశం ఇస్తామని చెబుతూ, మరోపక్క లేనిపోని షరతులను విధించి వారి ఉపాది అవకాశాలకు గండి కొట్టాలని చూస్తుందని తెలిపారు. ఇంకోపక్క బ్యాంకు అధికారు అధికారులు యువతకు రుణాలు అందుతున్నాయి. ఎందుకంటే ప్రభుత్వం త్వం ఇచ్చే సబ్సిడీ ఇచ్చేందుకు అంతగా శ్రద్ధ చూపడం లేదు అనే ఫిర్యాదులు కూడా బ్యాంకులలో మొదటగా జమ చేయాలని ఆ తర్వాతనే మిగతా సొమ్మును నిరుద్యోగ యువతకు ఇవ్వడానికే బ్యాంకులు ముందుకు వస్తున్నాయి. ఇవి కాకుండా యువతకు రుణాలు ఇవ్వడానికి బ్యాంకులు సిబిల్లె ప్రధానమని చెబుతుంది. తద్వారా లక్షలాదిమంది నిరుద్యోగ యువతకు అన్యాయం జరుగుతుంది. గ్రామీణ ప్రాంతాలలో యువతకు సి బిల్ మీద అంతగా అవగాహన లేదు అని మరియు ఇప్పటివరకు అసలు బ్యాంకుల నుంచి రుణ సదుపాయం పొందని యువతకు సీబీలు ఎక్కడినుంచి వస్తుందని యువత ఆవేదనకు గురవుతున్నారు. కావున ప్రభుత్వం వెంటనే దీని మీద స్పందించి ఎటువంటి పైరవీలకు తావు లేకుండా నిజమైన యువతకు ఉపాధి కల్పించాలని, పైరవిలకు తావు లేకుండా యువతకు రుణాలను అంది ఇవ్వాలని కోరారు.

**డిమాండ్స్ :**

స్థానిక ఎమ్మెల్యే రాజకీయ నాయకుల ప్రమేయం లేకుండా అర్హులైన ప్రతి ఎస్సీ ఎస్టీ బీసీ యువతకు రుణాలు మంజూరు చేయాలి

సెలక్షన్ ప్రాసెస్ లో బ్యాంకుల జోక్యం లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

రాజీవ్ యువ వికాసం పథకానికి బడ్జెటు 6వేల కోట్ల నుంచి 15వేల కోట్లకు నిధులు కేటాయించి అందరికీ రుణాలు ఇవ్వాలి

ప్రభుత్వ లక్ష్యం నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడం కాబట్టి షరతులు లేకుండా యువతకు రుణాలు ఇవ్వాలి.

స్వయం ఉపాధి కోసం యువతకు అన్ని వృత్తుల వారికి రుణాలు ఇచ్చేందుకు ప్రభుత్వం ముందుకు రావాలి.

కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని జాతీయ బి.సి కార్పొరేషన్ ద్వారా ఇచ్చే రుణాలను తీసుకొని నిరుద్యోగ యువతకు అవకాశం ఇవ్వాలి.

## దిగజారి మాట్లాడుతున్న ఈటల



తెలంగాణ బ్యూరో\ప్రతినిధిః మల్కాజ్‌గిరి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ దిగజారి మాట్లాడుతున్నారని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డిపై ఈటల రాజేందర్ వాడిన బాష చాలా దారుణంగా ఉందని మండిపడ్డారు. సోమవారం గాంధీభవన్‌లో మీడియాతో మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడారు. ఈటల రాజేందర్‌కు పదవి రాకుండా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అడ్డుపడుతుంటే ఆ ఫ్రస్టేషన్‌ను సీఎం రేవంత్‌రెడ్డిపై ఈటల రాజేందర్ చూపిస్తున్నారని మహేష్ కుమార్ గౌడ్ విమర్శలు చేశారు. దేవాలయాల భూములను కబ్జా చేశారని ఈటలపై కేసు నమోదు అయిందని మహేష్ కుమార్ గౌడ్ చెప్పారు. సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నందుకు తమ ప్రభుత్వం పడిపోతుందో ఈటల చెప్పాలని ప్రశ్నించారు. బీఆర్ఎస్‌లో తరిమేస్తే బీజేపీలోకి ఈటల రాజేందర్ పోయారని అన్నారు. మళ్లీ బీఆర్ఎస్‌లోకి వెళ్లే ఆలోచనలో ఈటల రాజేందర్ ఉన్నారని ఆరోపించారు. ఒక్క విజిల్ వేస్తే ఈటల సంగతి ఏంటో తమ కార్యకర్తలు చూసుకుంటారని హెచ్చరించారు. రాష్ట్రాన్ని దోచుకున్న దొంగల్లో ఈటల ఒకరని ఆరోపించారు. ఈటల రాజేందర్, మాజీ మంత్రి కేటీఆర్ వాఖ్యలు ఒకేలా ఉన్నాయని మహేష్ కుమార్ గౌడ్ విమర్శలు చేశారు.

## ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ అధ్యక్షుడు విక్రమ్ రావు హఠాన్మరణం




తెలంగాణ బ్యూరో\ప్రతినిధిః ఇండి యన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) జాతీయ అధ్యక్షుడు కోటంరాజు విక్రమ్ రావు హఠాన్మరణం చెందారు. సోమవారం ఉదయం లక్నోలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. ఆయ్న వయసు 82 సంవత్సరాలు. ఆయనకు భార్య ఇద్దరు కుమారులు. విక్రమ్ రావు తెలుగు వారు. చాలా కాలంగా ఢిల్లీ, లక్నోల్లో వివిధ పత్రికల్లో జర్నలిస్టుగా, ఎడిటర్ గా పనిచేసిన ఆయన ఉత్తర ప్రదేశ్ లోని లక్నోలో స్థిరపడ్డారు. జర్నలిస్టుల హక్కుల కోసం ఆయన దాదావు నాలుగు దశాబ్దాలుగా పోరాడుతున్నారు. ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ అధ్యక్షుడిగా నాలుగు పర్యాయాలు పని చేసిన ఆయన దేశవ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యలపై అనేక పోరాటాలు చేశారు. 1984 నుంచి ఆరు సార్లు ఐఎఫ్ డబ్ల్యూజే కు అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ అధ్యక్షుడుగా కొనసాగుతున్న విక్రమ్ రావు సమాజంలోని సామాజిక, రాజకీయ, ఆర్థిక పరిస్థితులపై అనేక రచనలు చేశారు. నలభై ఏళ్లలో దాదావు 200లకు పైగా పుస్తకాలు రాశారు. విక్రమ్ రావు మృతికి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్(టీడబ్ల్యూజే ఎఫ్) రాష్ట్ర కమిటీ తీవ్ర సంతాపం తెలియజేస్తుంది. గత రెండు దశాబ్దాలుగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఐఎఫ్ డబ్ల్యూజే కు అనుబంధంగా పని చేస్తుందని, విక్రమ్ రావుతో తమకు ఇరవై ఏండ్లకు పైగా అనుబంధం ఉందని ఐఎఫ్ డబ్ల్యూజే వర్కింగ్ కమిటీ సభ్యుడు, టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య తెలిపారు. విక్రమ్ రావు మరణం జర్నలిస్టుల ఉద్యమానికి తీరని లోటని వారు పేర్కొంటూ, ఆయన మృతికి సంతాపం, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనారోగ్యంతో అకాల మరణం చెందిన జర్నలిస్టు ఉద్యమ నాయకులు, ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్( ఐఎఫ్ డబ్ల్యూజే) జాతీయ అధ్యక్షులు కె.విక్రమ్ రావు కు పలువురు జర్నలిస్టు నాయకులు సోమవారం బెంగుళూర్ లోని ప్రెస్ క్లబ్ లో నివాళులర్పించారు.

## కుల గణన గొప్ప నిర్ణయం



తెలంగాణ బ్యూరో\ప్రతినిధిః జనాభా గణనలో కుల గణన చేపట్టాలనే నిర్ణయం గొప్పది. ఇది చారిత్రాత్మకమైన ఘట్టం. అయితే, ఇది చట్టబద్ధంగా అమలయ్యేలా జనగణన చట్టాన్ని తగిన సెక్షన్ల ద్వారా సరిచేయడం తప్పనిసరి. కానీ ఈ అవసరానికి భిన్నంగా, కొంతమంది అధికారులు చట్టాన్ని తప్పుగా అర్థం చేసుకొని కేంద్ర ప్రభుత్వాన్ని తప్పుదారి పట్టిస్తున్నారు అని తెలంగాణ బీసీ కమిషన్ మాజీ ఛైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావు విమర్శించారు. డెహ్లీ లాజ్ కేసు (1951) ప్రకారం, చట్టంలో లేని విషయాన్ని కార్యనిర్వాహక నిబంధనల ద్వారా అమలు చేయడం చట్ట విరుద్ధమని సుప్రీంకోర్టు స్పష్టం చేసిందని డా. వకుళాభరణం గుర్తుచేశారు. సెన్సెస్2011 గణన కోసం ఖర్చు చేసిన 4,893 కోట్లు వృథా అయ్యాయి. దాదావు 46.73 లక్షల నమోదు తప్పుగా గోత్రాలు, ఇంటిపేర్ల రూపంలో నమోదయ్యాయి. పనగరియా కమిటీ నివేదిక ఇవ్వకుండానే ముగిసింది. కేంద్రం 2021లో సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసి ఈ డేటా పాలసీకి పనికిరాదని అంగీకరించిందని ఆయన వివరించారు. ఎస్సీ, ఎస్టీలు రాజ్యాంగ షెడ్యూళ్లలో ఉన్నందున వారి గణన చట్టబద్ధం. కానీ బీసీలకు అలాంటి చట్టబద్ధ గుర్తింపు లేకపోవడం వల్ల చట్ట సవరణ తప్పనిసరి అని ఆయన స్పష్టం చేశారు. పుట్టస్వామి తీర్పు (2017) ప్రకారం వ్యక్తిగత గోప్యత హక్కు ఉల్లంఘనకు ఇది దారి తీయవచ్చని ఆయన అన్నారు. చట్టం లేకుండా కుల గణన చేయడం సరైంది కాదని తెలిపారు. అమెరికా, దక్షిణాఫ్రికా, బ్రెజిల్ లాంటి దేశాల్లో చట్టబద్ధంగా జాతి, వర్గ గణన జరుగుతోంది. మన దేశం కూడా షార్ట్‌కట్ మార్గాలు కాకుండా పార్లమెంటు మార్గాన్ని అనుసరించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావు పలు సూచనలు చేశారు: జనగణన చట్టం, 1948లో కులం అనే పదాన్ని చేర్చాలి. సెక్షన్ 8ను సవరించి అధికారులకు స్పష్టత ఇవ్వాలి.

## భూములను స్టాక్ ఎక్స్ఛేంజిలో కుదువపెట్టే కుట్ర



తెలంగాణ బ్యూరో\ప్రతినిధి: బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో కామెంట్స్ చేశారు. సోమవారం తెలంగాణ భవన్ లోని మీడియాతో మాట్లాడుతూ.. టీజీఐఐసీ పరిధిలో లక్షా 75వేల ఎకరాలను తాకట్టు పెట్టేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్లాన్ వేశారని, తన వద్ద నిర్దిష్టమైన ఆధారాలు ఉన్నాయని పేర్కొన్నారు. టీజీఐఐసీని ప్రైవేటు లిమిటెడ్ నుంచి పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మార్చడానికి ప్రభుత్వం రహస్య జీవోను విడుదల చేసిందని ఆరోపించారు. కంపెనీ హోదాను మార్చడం ద్వారా మరిన్ని వేల కోట్ల రుణం పొందాలన్నది ప్రభుత్వ ఆలోచన అని అన్నారు. తెలంగాణ భూములను స్టాక్ ఎక్స్ఛేంజిలో కుదువపెట్టే కుట్ర జరుగుతోందని, పెద్ద మొత్తంలో అప్పులు తీసుకోడానికి టీజీఐఐసీ ద్వారా ద్వారాలు తెరిచారని కవిత అన్నారు. కంపెనీ హోదా మార్పు విషయాన్ని ప్రజలకు చెప్పకుండా ఎందుకు దాచిపెట్టారని ఆమె ప్రశ్నించారు. తెలంగాణ భూములను స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో తాకట్టు పెట్టాల్సిన అవసరం ఏమొచ్చిందన్నారు. స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో నష్టం జరిగితే తెలంగాణలో జమా చేసుకున్న భూముల భవితవ్యం ఏమిటని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజల భవిష్యత్తుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కనీస ఆలోచన చేయకపోవడం దారుణమన్నారు. టీజీఐఐసీని పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మార్చే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కవిత డిమాండ్ చేశారు. గత 16 నెలల కాంగ్రెస్ పాలనలో సీఎం రేవంత్ రెడ్డి రూ 1.8 లక్షల కోట్లకుపైగా అప్పులు చేశారని, తెచ్చిన అప్పులతో ఒక్క పథకాన్ని కూడా సంపూర్ణంగా అమలు చేయలేదని, అభివృద్ధికి వెచ్చించలేదని విమర్శించారు. తులం బంగారం ఇవ్వలేదని, మహాలక్ష్మి పథకాన్ని అమలు చేయలేదని, ఏమీ చేయలేదని తీవ్ర స్థాయిలో విమర్శించారు. గతంలో చేసిన అప్పులకు కేవలం రూ. 80 వేల కోట్లు మాత్రమే ఈ ప్రభుత్వం తిరిగి చెల్లించిందని ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు.

సూర్య
విజయవాడ
మంగళవారం
13 మే 2025



సంపాదకీయం
editpage@suryaa.com

# పాక్ ది వంకరబుద్ధి

భారత్ పాక్ తో యుద్ధానికి ముగింపు పలికినా,పాక్ ని నమ్మే పరిస్థితి అయితే ప్రస్తుతం లేదు. 1947 భారత విభజన అనంతరం ఏర్పడిన పాకిస్తాన్, మొదటి నుంచే భారతదేశాన్ని తన ప్రత్యర్థిగా చూసింది. ఈ శత్రుత్వ వైఖరి కారణంగా ఎన్నో యుద్ధాలు చోటు చేసుకున్నాయి. ఈ క్రమంలో పాకిస్తాన్ ప్రభుత్వాలు ఒక నిర్ణీత వ్యూహాన్ని అనుసరిస్తూ, భారత్లో స్థిరత్వాన్ని భంగం చేసే పన్నాగాలు నడుపుతున్నాయి. ఉగ్రవాదానికి అడ్డాగా మారిన పాక్ భూభాగం నుండి అనేక దాడులు, కుట్రలు భారత్ను ప్రహరించాయి. భారతదేశం మరియు పాకిస్తాన్ మధ్య మొదటి యుద్ధం 1947%-%48లో జమ్మూ కాశ్మీర్ అంశం చుట్టూ చోటుచేసుకుంది. తరువాతి 1965, 1971 యుద్ధాలు పాక్ కుతంత్రాలకు ప్రత్యక్ష ఉదాహరణలుగా నిలిచాయి. 1999లో కార్గిల్ యుద్ధం పాకిస్తాన్ సైనికులు భారత భూభాగంలోకి చొచ్చుకురావడమే కారణంగా జరిగింది. ఇది పాక్ మిలిటరీ వ్యవస్థ ఎంతటి దురుద్దేశాలతో పనిచేస్తుందో వెల్లడించింది.

ఒక శాంతి ప్రేమిక దేశంగా భారతదేశం ఎన్నో మార్లు పాకిస్తాన్తో స్నేహభావాన్ని కలిగి ఉండాలని ప్రయత్నించింది. పక్క పక్కన ఉన్న దేశాలుగా మంచి సంబంధాలు కలిగి ఉంటే ప్రజలకు మేలు జరుగుతుందని విశ్వసించిన భారత్, పలు ఒప్పందాలకు, చర్చలకు ముందుకొచ్చింది. కానీ ప్రతి సందర్భంలోనూ పాక్ ప్రభుత్వాలు, మిలిటరీ, ఐఎస్ఐ (ఇంటర్-సర్వీసెస్ ఇంటెలిజెన్స్) సంస్థలు దాన్ని అడ్డుపెట్టుకొని భారత్కు నష్టం కలిగించే చర్యలకు పాల్పడ్డాయి.

ఉగ్రవాదం (టెర్రరిజం),సైబర్ యుద్ధం,అంతర్గత రాజకీయాలలో విదేశీ జోక్యం,యువతను మతపరంగా మోసగించడం,బోర్డర్ హక్కుల ఉల్లంఘనలు వంటి అనేక ప్రమాదాలు పాక్ నుండి పొంచే ఉన్నాయి. పాకిస్తాన్ భారతదేశానికి ఎదురవుతున్న అత్యంత తీవ్రమైన ముప్పు ఉగ్రవాద రూపంలో వస్తోంది. పాక్ ఆధారిత ఉగ్రసంస్థలు సంవత్సరాల తరబడి భారత భూభాగంలో రక్తపాతం సృష్టించాయి. అఫ్ఘనిస్తాన్ మరియు పాక్ మధ్య ఉన్న ప్రాంతాల్లో అనేక ఉగ్రవాద శిబిరాలు ఉన్నాయి, ఇవి భారత వ్యతిరేక కార్యకలాపాలకు కేంద్రంగా ఉపయోగించబడుతున్నాయి.

పాక్ నుండి పంజాబ్ సరిహద్దులుగా మన దేశంలోకి భారీగా హెరాయిన్, గంజాయి, మాదక ద్రవ్యాలు అక్రమంగా ప్రవేశిస్తున్నాయి. ఇది పంజాబ్, రాజస్తాన్, జమ్మూ ప్రాంతాల్లో యువతను తీవ్రంగా ప్రభావితం చేస్తోంది. ఈ డ్రగ్ ట్రాఫికింగ్ వెనక పాక్ ఆర్మీకి చెందిన నకిలీ సంస్థలు ఉన్నాయి. ఇందులో లభించే లాభాలను ఉగ్రవాద కార్యకలాపాలకు మళ్లిస్తున్నారు. పాకిస్తాన్లో ప్రింటింగ్ టెక్నాలజీని ఉపయోగించి భారత రూపాయిలను నకిలీగా తయారుచేసి, వాటిని మూడో వ్యక్తుల ద్వారా భారత్లోకి ప్రవేశపెడుతున్నారు. ఇది నోట్ల విలువను తగ్గించడం, నల్లధనాన్ని పెంచడం, ఉగ్రవాదులకు ఫండింగ్ అందించడం వంటి విధ్వంసాలకు దారి తీస్తోంది.

ఇటీవల కాలంలో పాక్ ఆధారిత హ్యాకర్ గ్రూపులు భారత ప్రభుత్వ వెబ్సైట్లను టార్గెట్ చేస్తున్నాయి. ముఖ్యంగా,భారత ఆర్మీ, న్యూక్లియర్, అంతరిక్ష శాఖలపై సైబర్ దాడులు,యువతను ప్రభావితం చేసే విధంగా సోషల్ మీడియా లోపల తప్పుడు ప్రచారాలు,గూగుల్ ప్లే స్టోర్ లో పాక్ నుంచి వచ్చే హానికరమైన యాప్లు వంటివి ఇందులో ముఖ్యమైనవి. పాక్ మిలిటరీ తరచూ భారత సరిహద్దుల్లో కాల్పులు, చొరబాట్లకు పాల్పడుతోంది.

ఈ క్రమంలో పాక్ ని ఎదుర్కోవాలంటే ఐబీ , రా , ఎన్ఐఏ , మిలిటరీ ఇంటెలిజెన్స్ వంటి ఏజెన్సీల మధ్య సమన్వయాన్ని మెరుగుపరచాలి. పాకిస్తాన్ నుండి వచ్చే డిజిటల్ పరోక్ష దాడులను ముందే గుర్తించేందుకు సైబర్ ఇంటెలిజెన్స్ విభాగం ప్రత్యేకంగా అభివృద్ధి చేయాలి. మత ద్వేషం రెచ్చగొట్టే ప్రచారాలపై సైబర్ పోలీసింగ్, వార్నింగ్ మెకానిజం, రిపోర్టింగ్ హెల్ప్లైన్లు అమలు చేయాలి. గ్రామ స్థాయిలో సామరస్య కమిటీలు ఏర్పాటు చేసి, మత ఘర్షణలకు ఆది నుంచే అడ్డుకట్ట వేయాలి. విద్యారంగంలోనే మత సామరస్య విలువలు బోధించాలి. పాక్ సరిహద్దుల్లో స్మార్ట్ సెన్సార్ ఫెన్సింగ్, డ్రోన్ల నిఘా, నైట్ విజన్ కెమెరాలు, రాడార్ల వ్యవస్థలు ఏర్పాటు చేయాలి.

పాఠశాల స్థాయిలో జాతీయ భద్రతా అవగాహన శిక్షణ ఉండాలి. విద్యార్థుల్లో ఐటీ, సైబర్ భద్రత, జాతీయ చరిత్ర, దేశభక్తి అంశాలపై స్పష్టత ఉండాలి. ఎన్సీసీ , స్కౌట్స్ అండ్ గైడ్స్ లాంటి సంస్థల భాగస్వామ్యం పెంచాలి.

భారతదేశానికి ప్రధానంగా పాకిస్తాన్, చైనా వంటి సరిహద్దు దేశాల నుంచి భౌగోళిక ప్రమాదాలు ఉన్న నేపథ్యంలో, సరిహద్దుల భద్రత అత్యంత కీలకం. స్మార్ట్ ఫెన్సింగ్, రాత్రి విజన్ కెమెరాలు, డ్రోన్ నిఘా వంటి ఆధునిక పద్ధతుల ద్వారా సరిహద్దు రక్షణ వ్యవస్థను మరింత కఠినంగా మారుస్తూ చొరబాటు దారులను, ఉగ్రవాదులను ముందుగానే గుర్తించాలి. అందుకు సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయడం, ఆర్మీకి అత్యాధునిక సదుపాయాలను కల్పించడం ప్రభుత్వ ప్రాధాన్యత కావాలి. ఉగ్రవాద సంస్థలు నిధులను సేకరించే మార్గాలను గుర్తించి వాటిని మూసివేయడం, వాటి సామాజిక మీడియా ప్రచారాన్ని నిరోధించడం ముఖ్యమైన ముందడుగులు.

ఇటీవల కాలంలో ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న సైబర్ ప్రమాదాలు భారత దేశాన్ని సైతం తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. ప్రభుత్వ స్థాయి డేటాబేస్లు, బ్యాంకింగ్ వ్యవస్థలు, ప్రజా సమాచార వ్యవస్థలు హ్యాకింగ్కు గురయ్యే ప్రమాదం ఉంది. దీన్ని ఎదుర్కొనాలంటే సైబర్ నిఘా కేంద్రాలను ఏర్పాటుచేసి సంబంధిత సంస్థల సామర్థ్యాన్ని పెంచాలి. ప్రభుత్వ సంస్థల డేటాను ఎన్క్రిప్షన్, ఫైర్వాల్, బహుళ స్థాయి యాక్సెస్ కంట్రోల్స్ వంటి పద్ధతుల ద్వారా సురక్షితం చేయాలి. అంతేగాక, సాధారణ పౌరులకూ సైబర్ అవగాహన కల్పించాలి.

అంతర్గత భద్రత విషయంలో మత విద్వేషాలు, ప్రాంతీయ భిన్నాభిప్రాయాలు, విపరీత భావజాలాల వ్యాప్తి భారతదేశ సామరస్యాన్ని ధ్వంసం చేస్తున్నాయి. మత సామరస్యాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను ప్రారంభించాలి. పాఠశాలల నుంచే శాంతియుత జీవనవిధానం పట్ల అవగాహన పెంచేలా విద్యా విధానంలో మార్పులు తీసుకురావాలి. ప్రతి జిల్లాలో సామరస్య కమిటీలను ఏర్పాటు చేసి, వివిధ మతాల వ్యక్తుల మధ్య సౌహార్ద్రాన్ని పెంపొందించే ప్రయత్నాలు చేయాలి. మొత్తం మీద భారత్ అప్రమత్తంగా ఉండాల్సిన సమయం ఇది. అలాగే అంతర్జాతీయ వేదికల్లో కూడా భారత్ పాక్ పై వ్యతిరేక స్వరాన్ని వినిపిస్తూనే ఉండాలి.



# మోడీ ముందు పాక్ ఆటలు సాగవు!

- ప్రపంచాన్ని భారత్ కి అనుకూలంగా మార్చే వ్యూహాత్మక దౌత్యతంత్రం
- బలంగా మారిన భద్రతా విధానాలు, మరియు విదేశీ సంబంధాలు
- పాకిస్తాన్ కు మద్దతిచ్చే చైనా, టర్కీ వంటి దేశాలపై కూడా వ్యూహాత్మక ఒత్తిడి
- “సహనశీలత” ఆధారంగా సాగిన విధానం “ప్రతి దాడికి ప్రతిదాడి” గా మారిన వైనం
- ఉగ్ర శిబిరాలను ధ్వంసం చేయడంతో దేశ ప్రజలలో మోడీ కి పెరిగిన మద్దతు

తేజస్వి
హైదరాబాద్

భారత్ -పాక్ ల మధ్య యుద్ధానికి విరామం వచ్చినా,ఎప్పటికప్పుడు ఉద్రిక్తతలు ఏర్పడుతునే ఉంటాయి. నరేంద్ర మోడీ నాయకత్వంలో పాక్ తోక ముదవక తప్పదు. పాకిస్తాన్ను నియంత్రించాలంటే కేవలం సైనిక బలంతో సరిపోదు. ప్రపంచాన్ని భారత్కి అనుకూలంగా మార్చే వ్యూహాత్మక దౌత్యతంత్రం అవసరం. ఈ బలాన్ని నరేంద్ర మోదీ చక్కగా వినియోగించారు. యూ ఎన్ ఎఫ్ఎటిఎఫ్, ఎస్సిఓ వంటి వేదికలపై పాకిస్తాన్ను ఉగ్రవాద మద్దతుదారుగా ప్రదర్శించ డంలో మోదీ సఫలమయ్యారు. అంతర్జాతీయంగా భారత్ పేరు బలపడడం తో, పాకిస్తాన్ ఒంటరిగా మిగిలిపోతోంది. మోదీ ఈ రంగంలో తీసు కున్న చర్యలు భారత దౌత్యతంత్ర విజయాల చరిత్రలో ఒక పేజీ.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారతదేశం యొక్క నాయకత్వాన్ని 2014లో చేపట్టిన తరువాత, పాకిస్తాన్పై దేశం యొక్క వ్యూహం, భద్రతా విధానాలు, మరియు విదేశీ సంబంధాలు బలంగా మారా యి. నరేంద్ర మోదీ, భారతదేశానికి సుదీర్ఘకాలంగా అవసరమైన దృఢమైన నాయకత్వాన్ని అందించిన ఒక ప్రముఖ నేత. ఆయన, గుజరాత్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టి, దేశంలోని అత్యం త సవాళ్లను ఎదుర్కొంటూ 2014లో భారతదేశపు ప్రధానమంత్రిగా ఎన్నికయ్యారు. మోదీ తన రాజకీయ జీవితంలో ఎల్లప్పుడూ దృఢమైన నిర్ణయాలు తీసుకుంటూ, దేశభక్తి, శక్తివంతమైన శాంతి, భద్రతా విధానాలు, మరియు సామరస్యం పెంచే మార్గాలను అవలంబించారు.

నరేంద్ర మోదీ 2014లో ప్రధానమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరిం చిన తరువాత, పాకిస్తాన్తో భారతదేశం సంబంధాల్లో స్పష్టమైన మార్పులు చోటు చేసుకున్నాయి. గతంలో “సహనశీలత” ఆధారంగా సాగిన విధానాన్ని మోదీ ప్రభుత్వం “ప్రతి దాడికి ప్రతిదాడి” అనే ధోరణితో మార్చింది. ఉగ్రవాదానికి పాకిస్తాన్ మద్దతు ఇస్తుండటం, కశ్మీర్ లోయలో జరిగే అసాంతతలతో పాటు, సరిహద్దుల్లో నిత్యం జరగుతున్న కాల్పుల ఉల్లంఘనలకు కఠినంగా ప్రతిస్పందించేందుకు మోదీ ప్రత్యేక వ్యూహాలను రూపొందించారు.

మోదీ పాలనలో భారత్ పాకిస్తాన్పై సైనికంగా, దౌత్యంగా, ఆర్థికంగా మరియు మానసికంగా ఒత్తిడి తీసుకొచ్చింది. ఇది దేశ భద్రత విష యంలో ఒక కొత్త దిశగా అభివృద్ధి చెందడంలో ముఖ్య పాత్ర పోషిం చింది. యూరీ దాడికి ప్రతిగా మోదీ ప్రభుత్వం సర్జికల్ స్ట్రైక్స్ చేపట్ట డం ద్వారా పాకిస్తాన్కు గట్టి హెచ్చరిక ఇచ్చింది. భారత సైన్యం పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్లోని ఉగ్ర శిబిరాలను ధ్వంసం చేయడంతో పాటు దేశ ప్రజలలో మోదీకి మద్దతు పెరిగింది. ఇది దేశ భద్రతా విధానాలపై ప్రజల విశ్వాసాన్ని పెంపొందించింది.

2019లో పుల్వామా దాడికి ప్రతిగా బాలాకోట్ వైమానిక దాడులు చేపట్టడం మోదీ పాలనలో మైలురాయిగా నిలిచింది. భారత వాయు సేన జైషే మహ్మద్ శిబిరాన్ని ధ్వంసం చేయడం ద్వారా పాకి స్తాన్కు భారత దృఢ సంకల్పాన్ని చాటిచెప్పింది. అంతర్జాతీయంగా భారత్కు మద్దతు పెరగడానికి ఇది ప్రధాన కారణమైంది. 2025లో జరిగిన ఆపరేషన్ సిందూర్ ద్వారా పాకిస్తాన్లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరా లను ధ్వంసం చేయడంలో మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం మరొక సారి ఇప్పుడు తమ శక్తిని ప్రదర్శించింది. ఈ ఆపరేషన్ భారత సైనిక శక్తి, మిసైల్ టెక్నాలజీ, ఇంటెలిజెన్స్ సామర్థ్యాన్ని ప్రపంచానికి చూపించింది. దౌత్యంగా కూడా మోదీ ప్రభుత్వం పాకిస్తాన్ను ఒత్తిడిలో ఉంచింది. ఎఫ్ఎటిఎఫ్లో పాకిస్తాన్ను గ్రే లిస్ట్లో ఉంచేందుకు అనేక దేశాలతో కలిసి పనిచేసింది. యుఎన్లో, ఎస్సిఓలో మరియు బ్రిక్స్ లో పాకిస్తాన్ ఉగ్రవాద మద్దతును ఎత్తి చూపించింది. పాకిస్తాన్కు మద్దతిచ్చే చైనా, టర్కీ వంటి దేశాలపై కూడా వ్యూహాత్మక ఒత్తిడి తీసుకొచ్చింది.

ఆర్థికంగా, పాకిస్తాన్తో వాణిజ్య సంబంధాలను తాత్కాలికంగా నిలిపివేసి, ఎంఎఫ్ఎన్ హోదాను తొలగించింది. పాకిస్తాన్ నుండి దిగుమతులపై 200% కస్టమ్ టారిఫ్ విధించడం ద్వారా ఆర్థిక ఒత్తిడి పెంచింది. ఇండస్ వాటర్ ఒప్పందాన్ని పునరాలోచించి, ఆ నీటిని భారత్ అవసరాలకే వినియోగించేందుకు ప్రయత్నాలు చేసింది. మోదీ నాయకత్వంలో ఉన్నత స్థాయి దేశభక్తి, ధైర్యం, స్పష్టత కనిపించాయి. ఉగ్రవాదం విషయంలో రాజీ పడకుండా, దేశ ప్రజల మనోభావాలకు తగిన విధంగా స్పందించారు. జవాన్లకు మద్దతుగా నిలిచిన మోదీ, జవాన్ల కుటుంబాలకు మద్దతుగా పునరావాస పథకాలను అందించారు.

ఇవన్నీ కలిపి చూసినప్పుడు, మోదీ నాయకత్వం భారతదేశానికి భద్రతా పరంగా ఒక కొత్త యుగాన్ని తీసుకొచ్చిందని చెప్పవచ్చు. సైనికంగా గట్టి ప్రత్యుత్తరాలు, దౌత్యంగా ఒత్తిడి, ఆర్థికంగా నియంత్రణ, దేశంలో శక్తివంతమైన జాతీయతా భావం - ఇవన్నీ మోదీ నాయకత్వాన్ని ప్రత్యేకతగలదిగా మార్చాయి. భవిష్యత్తులో ఈ వ్యూహాలు కొనసాగితే, పాకిస్తాన్పై భారత ప్రభావం మరింత బలపడటం ఖాయం.

ప్రధాని మోదీ, దేశాన్ని ఐక్యంగా, బలంగా ఉంచేందుకు పాకిస్తాన్పై శక్తివంతమైన వ్యూహాలను అమలు చేస్తూ, వ్యతిరేక చర్యలను ప్రతిస్పందించే శక్తిని పెంచారు. మోదీ, పాకిస్తాన్పై అంతర్జాతీయ ఒత్తిడి పెంచడానికి వ్యూహాత్మకంగా పనిచేస్తున్నారు. ప్రత్యేకంగా ఐక్యరాజ్యసమితి (యూ ఎన్ ), నాటో, మరియు ఇతర అంతర్జాతీయ వేదికలపై పాకిస్తాన్ కు వ్యతిరేకంగా భారత్ ప్రభావాన్ని చూపుతోంది.

మోదీ, పాకిస్తాన్ ఉగ్రవాదాలను ప్రపంచవ్యాప్తంగా చర్చించాలని, దానిపై అంతర్జాతీయ ఒత్తిడి పెంచాలని నిరంతరం పనిచేస్తున్నారు. ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ఫోర్స్ (ఎఫ్ఏటిఎఫ్) వంటి అంతర్జాతీయ సంస్థల్లో, పాకిస్తాన్ను ఉగ్రవాద మద్దతుదారు దేశంగా పేర్కొనడం, భద్రతా దృష్టికోణంలో భారత్ యొక్క వైఖరిని బలపరిచింది.

మోదీ ప్రభుత్వం యొక్క భద్రతా విధానాలు, ముఖ్యంగా పాకిస్తాన్తో సంబంధాలలో, చాలా ప్రాముఖ్యమైనవి. భారతదేశం, సైనిక రంగం లో అత్యాధునిక టెక్నాలజీని ప్రవేశపెట్టింది. ఇవి పాకిస్తాన్ను సుర క్షితంగా ఉంచేందుకు, భారతదేశం పై దాడుల నుంచి తప్పించుకో వడంలో కీలకమైనవి.

భారతదేశం పాకిస్తాన్పై పోరాటంలో ఒక విధంగా ప్రజాస్వామ్య యుద్ధం చేస్తున్నది. ప్రజల మద్దతుతో దేశం పోరాడడం, మోదీ నాయకత్వం దృష్టిలో ఉండటం, ప్రజల ఆలోచనల్లో మార్పు తీసుకు రావడం, వివిధ రకాల ఉగ్రవాద చర్యలను అడ్డుకోవడం కీలకంగా మారింది. మోదీ ప్రభుత్వంపై, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ప్రజల నమ్మకాన్ని పెంచడంతో పాటు, జాతీయ ఆలోచనలను అద్భుతంగా పెంచారు. భారతదేశ భద్రతపై పాకిస్తాన్ నుంచి వచ్చిన ముప్పులకు ప్రతిస్పం దనగా, గతంలో ప్రభుత్వం ఆచితూచి అడుగులు వేసింది. కానీ నరేంద్ర మోదీ నాయకత్వం వచ్చాక, దేశ స్వభిమానాన్ని, సైనిక గౌరవా న్ని పునర్నిర్మించేందుకు గట్టి చర్యలు తీసుకున్నారు. మోదీ పాలనలో జాతీయత ప్రధాన నినాదంగా మారింది. “దేశం ముందు మిగిలిన అంశాలు తరువాత” అన్న ఆలోచనతో, భారత్ సరిహద్దుల భద్రతను కఠినంగా పర్యవేక్షించడం ప్రారంభించింది. ఇది కేవలం పాకిస్తాన్ను మాత్రమే కాకుండా, ప్రపంచాన్ని కూడా భారత దృఢ సంకల్పం గురించి చైతన్యం చేయడం జరిగింది. మోదీ నేతృత్వంలో భారత్ సేఫ్ అన్నది మాత్రం అందరూ ఒప్పుకోవాల్సిన సత్యం. ఇక ముందు కూడా పాక్ దూకుడుకి కట్టడి చేయడంలో బిజెపి విజయవంతం అవుతుందనడం అతిశయోక్తి కాదు!

# క్షీణిస్తున్న భారత్ -పాక్ సంబంధాలు

- యుద్ధాలతో నష్ట పోతున్న ఇరు దేశాల ప్రజలు
- తాను నేర్చుకోవాల్సిన గుణపాఠం నేర్చుకోని పాకిస్తాన్
- శాంతి ఒప్పందానికి వ్యతిరేకంగా పాక్ విద్రోహ చర్య లు
- పార్లమెంట్ పై దాడితో సహా అనేక పాక్ ప్రేరేపిత ఉగ్రవాద ఆపరేషన్లే
- నేరుగా యుద్ధం చేయలేక భారత్ ను దొంగ దెబ్బ తీయడానికే ప్రాధాన్యం

డాక్టర్. కోలాహలం రామ్ కిశోర్
9849328496

1947లో విభజన అనంతరం భారత్, పాకిస్తాన్గా విడిపోయిన రెండు దేశాలు మొదటి నుంచీ శత్రుత్వానికి దారి తీసే మార్గంలోనే పయనించాయి. ఈ విభజన లక్షలాది మందిని వలసబాట పట్టించింది. వేలాది మంది హత్యకు గురయ్యారు. స్వాతంత్ర్యం పొంది ఏడాదిలోనే 1947-48లో కాశ్మీర్ విషయం పై మొదటి యుద్ధం ప్రారంభమైంది. మహారాజా హరిసింగ్ భారతతో విలీన ఒప్పందంపై సంతకం చేయగానే పాకిస్తాన్ కుట్రల శ్రేణి మొదలైంది. సైనికులే కాకుండా కబాయిదీలను ముందుకు నెట్టి కాశ్మీర్ను ఆక్రమించేందుకు పాకిస్తాన్ ప్రయత్నించింది. భారత సైన్యం పాకిస్తాన్ అల్లరి మూకలను తరిమి కొట్టింది. కాశ్మీర్ను కాపాడింది. భారత్ లో విలీనం చేసుకుంది. కానీ, పాక్ ఆక్రమిత కాశ్మీర్ను కోల్పోయింది.

1965లో రెండవ యుద్ధం చోటుచేసుకుంది. ఇది కూడా కాశ్మీర్కు సంబంధించిన దురాశల వల్లనే జరిగింది. ఆ యుద్ధం ఆర్థికంగా భారత్కు రూ. వేల కోట్ల నష్టం కలిగించగా, వేలాది మంది సైనికులు ప్రాణాలు కోల్పోయారు. పాకిస్తాన్కి కూడా ఇదే స్థాయిలో నష్టం సంభవించింది. కానీ సమస్య మాత్రం తీరలేదు. 1971లో మూడవ యుద్ధం మరింత ఘోరంగా సాగింది. ఇది బంగ్లాదేశ్ ఏర్పాటుకు దారితీసింది. పాకిస్తాన్ మిలిటరీ తూర్పు పాకిస్తాన్ లో బంగ్లాదేశ్ ప్రజలపై అత్యాచారాలు, హత్యలు జరపడం వల్ల భారత్ లక్షల సంఖ్యలో శరణార్థులను స్వీకరించాల్సి వచ్చింది. ఫలితంగా భారత్, తూర్పు పాకిస్తాన్ను ముక్తి బాహిని సహకారంతో విడదీసింది. దాదాపు 90,000 పాక్ సైనికులు చేతులెత్తేయడంతో ఈ యుద్ధాన్ని చరిత్రలో అత్యంత ఘోరమైన పాక్ ఓటమిగా మార్చింది. కానీ పాకిస్తాన్ తాను నేర్చుకోవాల్సిన గుణపాఠం నేర్చుకోలేదు.

1999లో కార్గిల్ యుద్ధం జరిగింది. ఇది ఇరుదేశాల మధ్య జరిగిన శాంతి ఒప్పందానికి వ్యతిరేకంగా పాకిస్తాన్ జరిపిన విద్రోహ చర్య. నూక్ల సమయం అనంతరం జరిగిన ఈ యుద్ధంలో పాక్ సైనికులే భారత భూభాగంలోకి అక్రమంగా చొచ్చుకొచ్చారు. భారత సైన్యం తిరిగి వారిని తరిమి కొట్టినప్పటికీ, రెండు దేశాల మధ్య అనేక మంది చనిపోయారు. ఆర్థిక నష్టాలు గణనీయంగా ఉన్నాయి. వందలాది మంది భారత జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. భౌగోళికంగా విజయం భారత పక్షాన నిలిచింది. శాంతి సంబంధాలు మాత్రం కుదుట పడలేదు.

ఇవి మాత్రమే కాకుండా, పాక్ ఆధారిత ఉగ్రవాద దాడులు భారత్ను తీవ్రంగా బలహీనపరిచాయి. 2001లో పార్లమెంట్పై దాడి, 2008 ముంబయి ఉగ్రదాడి, ఉరి , పోతే పుల్వామా దాడి %-% ఇవన్నీ పాక్ ప్రేరేపించిన భయానక ఉగ్రవాద ఆపరేషన్లే. 2016లో “ఉరి” దాడిలో 19 మంది జవాన్లు మరణించగా, భారత్ సర్జికల్ స్ట్రైక్స్తో ప్రతీకారం తీర్చుకుంది. 2019లో పుల్వామా దాడిలో 40 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు మరణించగా, బాలాకోట్పై ఎయిర్ స్ట్రైక్స్ ద్వారా భారత్ పాకిస్తాన్ కు బలమైన దెబ్బ కొట్టింది. అయినా పాక్ గుణం మారలేదు.

ఈ పరస్పర విరుద్ధ చర్యల ఫలితంగా రెండు దేశాల మధ్య వేల కోట్ల రూపాయల ఆర్థిక నష్టం, వేలాది మంది పౌరుల ప్రాణ నష్టం సంభవించింది. సైనిక ఖర్చులు పెరగడం, అభివృద్ధి పనులు తగ్గిపోవడం, నిరంతర శత్రుత్వ వాతావరణం...ఇవన్నీ ప్రజల పైనే తీవ్ర భారం మోపుతున్నాయి. ఒకవైపు విద్యా, ఆరోగ్య రంగాల్లో వెనుకబాటుగా ఉన్న దేశాలు, మరోవైపు ఆయుధాల కోసం ఖర్చులు పెంచుకోవడం అసమంజసం. పాక్ భారత్ తో నేరుగా యుద్ధం చేయలేక భారత్ ను దొంగ దెబ్బ తీయడానికే ఎప్పటికప్పుడు ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడం అనే దుష్ట కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగిస్తుంది. అంతే కాకుండా, చర్చలకు వచ్చిన ప్రతిసారి తన తాహత్తుకు మించిన యుద్ధ సంకేతాలు పంపడం, అంతర్జాతీయ వేదికలపై కాశ్మీర్ సమస్యను లేవనెత్తడం చేస్తుంది. భారత్ తో సత్సంబంధాల గురించి పాకిస్తాన్ ఎప్పుడూ ప్రయత్నించ లేదు. సరికదా ఎప్పుడూ భారత్ స్వయం కృషితో వివిధ రంగాల్లో సాధిస్తున్న ప్రగతిపై అసూయతో రగిలిపోతూ శత్రు వైఖరితోనే వ్యవహరించింది.

భారత్ పలు దఫాల్లో శాంతి చర్చలకు ముందు వచ్చినా, ప్రతిసారీ ద్రోహమే ఎదురైంది. వాణిజ్య, సాంస్కృతిక మార్పిడి అవకాశాలను కావాలనే దూరం చేసుకుంది. పాకిస్తాన్ ప్రజలు శాంతిని కోరుకుంటున్నా, పాలకుల పోకడలు శత్రుత్వాన్ని పెంచుతున్నాయి. పాకిస్తాన్ లో ప్రజలు ఎన్నుకున్న చట్టపరమైన ప్రజాస్వామ్య ప్రభుత్వం ఎప్పుడూ లేదు. వెనుక నుండి




నడిపించేది మిలిటరీ నే. పాక్ మిలిటరీ, ఐఎస్ఐ లే ప్రతిసారీ పరోక్షంగా భారత్ను గాయపరిచే కుట్రలతో ముందుకెళ్తున్నాయి.

శాంతికి మార్గం కత్తులపై నాట్యం చేయడం కాదు. భవిష్యత్తు తరాలకు ఒక భయరహిత జీవనం కావాలి. కానీ ఇప్పటివరకు జరిగిన యుద్ధాలూ, దాడులూ ప్రజల జీవితాలను ఆర్థికంగా, మానసికంగా, భౌతికంగా విచ్ఛిన్నం చేశాయి. భవిష్యత్తులో మార్పు రావాలంటే పాకిస్తాన్ తన వైఖరిని మార్చాలి. లేకపోతే శాంతి కలలే గగన కాంక్షగా మిగిలిపోతాయి.

తాజాగా పహల్గాంలో కాశ్మీర్ అందాలు చూసి ఆనందిస్తున్న అమాయకపు టూరిస్ట్ లపై కాల్పులు జరిపిన పాకిస్తానీ ఉగ్రవాదులు భారత మహిళల సిందూరాన్ని నేలరాల్చిన పాక్ ముష్కరులను భారత సైన్యం వెంటాడి వారి రహస్య స్థావరాలపై భారత సైనిక వైమానిక రక్షణ దళాలు క్షిపణుల తో అగ్నివర్షం కురిపించాయి. ఉగ్ర వాదంపై ప్రతీకారంగా ‘ఆపరేషన్ సిందూర్’ పేరిట జరిపిన మహెూగ్ర దాడిలో పాకిస్థాన్ గడ్డపై ఇష్టారాజ్యంగా నడుపుతున్న ఉగ్రవాద శిక్షణా స్థావరాలు సమూలంగా బూడిద కుప్పలుగా మారాయి. లక్ష్యాలను ఛేదించడంలో, శత్రు స్థావరాలను నేలమట్టం చేయడంలో మన సైనిక దళాల పాటవానికి “సిందూర్” నిలువుటద్దం పడుతున్నది. ఒకేసారి తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై ఇండియా గురిపెట్టి గట్టిగా చావు దెబ్బ కొట్టింది. మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత పాక్ భూభాగం, ఆక్రమిత కశ్మీర్లోని అనేక ఉగ్రవాద శిబిరాలు ధ్వంసమైనట్టు వీడియో సహిత వార్తా కథనాలు వెలువడుతున్నాయి. రక్షణ నిబంధ నల రీత్యా ఇంకా పూర్తి సమాచారం బయటికి రానప్పటికీ ఉగ్రవాద మూలాలను తెగటార్చే లక్ష్యంతో ఇవి జరిగాయనేది అధికారిక సమా చారం. భారత రక్షణ దళాలు మొత్తం తొమ్మిది లక్ష్యాలను ఎంచుకోగా అందులో ఐదు పాక్ భూ భాగంలో, మిగిలిన నాలుగు పాక్ ఆక్రమిత కశ్మీర్లో ఉన్నాయి. ఉగ్రదాడులకు పథకాలు వేసే. ఆ దాడులను నిర్దేశించే ప్రదేశాలే లక్ష్యంగా క్షిపణుల వర్షం కురిపించినట్టు రక్షణశాఖ వెల్ల డించడం విశేషం. అక్కడ ప్రజలకు, ఆస్తులకు నష్టం జరగకుండా మన సైన్యం మానవత్వాన్ని చాటి చెప్పింది. మన లక్ష్యం ఉగ్రవాద మూకల రహస్య స్థావరాలను తుద ముట్టించటం. అందుకే భారత వైమానిక దళం ప్రధానంగా లష్కరే తోయిబా, జైషే మహమ్మద్ సంస్థల స్థావరాలను లక్ష్యంగా క్షిపణుల వర్షం కురిపించింది. మొత్తం 24 ప్రకంపనలు సంభవించినట్టు పాక్ అధికారికంగా వెల్లడించింది. ప్రస్తుతం భారత్ -పాకిస్తాన్ లో మధ్య క్షిపణులతో ,డ్రన్లతో యుద్ధం భీకరంగా కొనసాగుతోంది.

# శాశ్వత శాంతి విశ్వం కోరుతోంది

దాదాపు మూడు సంవత్సరాలకు పైగా జరుగుతున్న రష్యా, ఉక్రైన్ యుద్ధం లో ఇరు దేశాలు నష్టపోయాయి. కాకపోతే ఉక్రైన్ కు భారీ నష్టం సంభవించింది. యుద్ధ నిర్వహణలో రెండు దేశాల సైనిక వ్యవస్థ పలు సమస్యలు ఎదుర్కొంది. యుద్ధ వీరుల లక్ష్యం కూడా శాంతి ని కోరుకోవడమే. ఈ దిశలో టర్కీ రాజధాని ఇస్తాంబుల్ లో టర్కీ అధ్యక్షుడు ఎర్డో గాన్ రెండు దేశాలను సమన్వయ పరచి చర్చలు ప్రారంభిస్తారు. ఈ చర్చలకు పుతిన్, జెలెన్ స్కి ఒప్పుకోవడం ముదావహం. ఈ గురువారం నుంచి ఇస్తాంబుల్ లో చర్చలు మొదలవుతాయి. మేం మానవతా దృక్పథం తో వ్యవహరిస్తున్నాం. అందుకే ‘ఈస్టర్ డే, విక్టరీ డే సందర్భంగా కాల్పుల విరమణ పాటించి తమ పారదర్శకత నిరూపించు కున్నాం అని పుతిన్ వ్యాఖ్యణించారు. కాని దురదృష్టం ఉక్రైన్ వీటిని పె డ చేవిన పెట్టిందని పుతిన్ వాపోయారు. అయినా సమర్ధ వంతంగా ఉక్రైన్ దాడులను అడ్డుకున్నామనిపుతిన్ చెప్పారు. ఇప్పుడు రష్యా ప్రకటించిన శాంతి చర్చలకు సిద్ధం అని జెలెన్ స్కి వ్యాక్యానించడం అతనికి యుద్ధం పై గల నష్టం తెలిసి వచ్చినట్లుంది. యుద్ధం ద్వారా అశాంతే రగులుతుందని, అభివృద్ధి కుంటు పడుతుందని అటు జెలెన్ స్కి కి ఇటు పుతిన్ కు తెలియడం గమనార్హం. ఇరు దేశాలు పట్టు విడుపులకు,మాటల పంతాలకు పోక శాంతి ని కాంక్షించాలి. రష్యా, ఉక్రైన్ యుద్ధం ముగింపుకు విశ్వం అంతా ఎదురు చూస్తోంది. దానికి మొదటి అడుగు కాల్పుల విరమణ. రెండు దేశాలు కాల్పుల విరమణకు చర్యలు తీసుకోవాలి. అందుకు ఉక్రైన్ అంగీకరించడం, సోమవారం నుంచి మొదలయ్యే ముప్పై రోజుల కాల్పుల విరమణ రెండు దేశాలు సంసిద్ధత వ్యక్తం చేశాయి ఒక వేళ ఉల్లంగిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి. ఉల్లంగిస్తే ఆంక్షలు విధిస్తాం అని బ్రిటన్ వెల్లడి చేయగా, పలువురు ఐరొ పా నాయకులు కూడా కాల్పుల విరమణే శాంతి ని ప్రొది చేస్తుందని వక్కాణించారు. ఇప్పుడు బంతి రెండు దేశాల మధ్య ఉంది. శాంతా, యుద్ధామా అనేది రష్యా, ఉక్రైన్ దేశాలు నిర్దారించు కోవాలి.

అంది వచ్చిన అవకాశం ను ఎవరు వదులుకోకూడదు. యుద్ధం ఆగాలని టర్క్ చేస్తున్న రాయభారం ఫలించాలని, ఇస్తాంబుల్ లో శాంతి చర్చలు ఫలించాలని కొరుకుందాం. ఈ దిశలో రష్యా, ఉక్రైన్ దేశాలు కూడా శాంతికి ప్రాముఖ్యత ఇవ్వడం శుభ పరిణామం. మూడు ఏళ్లకు పైగా సాగుతున్న యుద్ధంలో ముఖ్యంగా పౌరులు, వారి బంధువు లు నష్టపోయారు. రెండు దేశాలలో పసి పిల్లలు, గర్భిణీ స్త్రీలు మరణించారు, వారు ఎదుర్కొన్న అవస్థలు వర్ణించలేం. యుద్ధం ఎప్పుడు ఆగునా అని ఎదురు చూస్తున్నారు. రెండు దేశాలకు పర్యాటకులు రాక పోవడం తో ఆదాయం కూడా గణనీయంగా తగ్గి పోయింది యుద్ధ నష్టం పూడ్చుకోవటం తోనే సరి పోయింది. అనేక చారిత్రక కట్టడాలు, సుందర భవనాలు నేల మట్టం కావడం దురదృష్టం. ఈ విపత్కర పరిస్థితులు చూచే టర్క్ కి ముందుకు వచ్చి రెండు దేశాల అధ్యక్షులతో చర్చించి శాంతికి శ్రీ కారం చుట్టింది. టర్కీ అధ్యక్షుడి ప్రయత్నాలు సఫలం కావాలని కోరుకుందాం.

..... కనుమ ఎల్లారెడ్డి,
93915 23027.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# ఫలించాలఅటవీ భూముల ఆక్రమణలు పై చర్యలేవి?

రాష్ట్రంలో దాదాపు పదమూడు వేల హెక్టార్లకు పైబడి అటవీ భూమి ఆక్రమణలకు గురైనట్లు కేంద్ర పర్యావరణ శాఖ ఇటీవల విడుదల చేసిన నివేదికలో వెల్లడైంది. ఇదే సందర్భంలో రాష్ట్ర అటవీ శాఖను నిర్వహిస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు ఆక్రమణల వార్తలు పత్రికల్లో వచ్చిన ప్రతి సందర్భంలో వాస్తవాలతో నివేదికలు సమర్పించమని తన శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నారు. ఉప ముఖ్యమంత్రి గారి చిత్తశుద్ధి, ఆక్రమణలకు గురైన భూములు ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకుని రావాలన్న సంకల్పాన్ని శంకించలేము కానీ అటవీశాఖ అధికారుల పనితీరు మాత్రం చాలా పేలవంగా, సందేహాత్మకంగా ఉంది. ఆరు నెలల క్రితం మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి గారికి చెందిన పల్నాడు జిల్లాలోని సరస్వతి ఇండస్ట్రీస్ సంస్థ ప్రభుత్వ భూములు ఆక్రమించుకున్న ఆరోపణలపై విచారణ జరిపి పేద రైతులకు ప్రభుత్వం ఇచ్చిన దాదాపు 18 ఎకరాల భూమి చట్టవిరుద్ధంగా ఒత్తిడి చేసి కొనుగోలు చేసినట్లు తేల్చి స్వాధీనం చేసుకున్నారు. ఇలా ఎసైన్డ్ భూములు కొనుగోలు చేయడం నేరం అయినా ప్రభుత్వం క్రిమినల్ చర్యలు తీసుకోలేదు. అలాగే ఇక్కడ ఆ ఎసైన్డ్ భూములు కాకుండా ఇంకా అటవీ భూములు సరస్వతీ ఇండస్ట్రీస్ స్వాధీనంలో ఉన్నాయా అన్నది అసలు విచారణ చేశారా అన్నది స్పష్టత లేదు! ఇదే క్రమంలో కడప జిల్లాలో వైకాపా నేత,ప్రభుత్వ రాజకీయ సలహాదారుగా పనిచేసిన సజ్జల రామకృష్ణా రెడ్డి గారు,వారి కుటుంబ సభ్యులు అటవీ భూములు ఆక్రమించారని వచ్చిన ఆరోపణలపై విచారించిన అటవీశాఖ అధికారులు అటవీ భూములు ఆక్రమణకు గురి కాలేదని ఒక తప్పుడు నివేదిక ఇచ్చారు. జిల్లా కలెక్టర్ రెవెన్యూ శాఖ అధికారుల చేత సమగ్రంగా విచారణ జరిపిస్తే దాదాపు 64 ఎకరాల అటవీ భూమి సజ్జల కుటుంబం కబ్జా చేసినట్లు ధృవీకరించారు. అంటే ఇక్కడ అటవీశాఖ అధికారుల కుమ్మక్కు నిర్వాకం స్పష్టంగా తెలుస్తుంది! వారిపై పవన్ కళ్యాణ్ గారు కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఉదాసీనంగా ఉంటే ఇంకా అధికారుల్లో జవాబుదారీతనం ఉంటుందా? ఇక మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి కైంకర్యం చేసిన అటవీ భూమి 75 ఎకరాల పై మాటే! అటవీ భూమి ఆక్రమించుకోవడమే కాకుండా అందులో ఓ ఖరీదైన భవంతి కూడా నిర్మించారు. ఇదేం పని అని ప్రశ్నిస్తే పనివాళ్ళ కోసం నిర్మించానని నర్మగర్భంగా చెప్పారు! అటవీ భూములు ఆక్రమించుకోవడం నేరం, చట్ట ప్రకారం క్రిమినల్ చర్యలు తీసుకోవాలి. అయినా నెలలు గడుస్తున్నా శాఖా పరంగా క్రిమినల్ చర్యలు తీసుకోవడంలో వైఫల్యం కనబడుతోంది. తాజాగా షిర్డీసాయి ఎలెక్ట్రికల్స్ సంస్థకి శేషాచలం అటవీ భూములు కేటాయించడంపై ఉప ముఖ్యమంత్రి గారు నివేదిక కోరారు. ఇరవై రోజులు గడిచినా నివేదిక ఇచ్చిన సమాచారం లేదు! అసలు అటవీశాఖ అధికారులు ఇచ్చే నివేదికలపై విశ్వసనీయత ప్రశ్నార్ధకం. అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామంటున్నారు, ఆదేశాలు ఇస్తున్నారు,నివేదికలు కోరుతున్నారు,ఆచరణలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది! దాదాపు సంవత్సరం గడిచినా మంత్రులకు తాము నిర్వహిస్తున్న శాఖలపై పట్టు సాధించలేదన్న సందేశం జన బాహుళ్యంలోకి వెళతాంది. ఇది ప్రభుత్వ ప్రతిష్ఠకి ఇబ్బందికరం అని చెప్పక తప్పదు.

గరిమెళ్ల రామకృష్ణ, 7569972058

# అణు యుద్ధం ఆపేసా

## భారత్-పాక్ యుద్ధంపై ట్రంప్ సంచలన ప్రెస్మీట్



వాషింగ్టన్ : భారత్-పాకిస్థాన్ యుద్ధంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రెస్మీట్ నిర్వహించారు. ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణకు తీవ్ర ఒత్తిడి తెచ్చినట్లు చెప్పారు. ఇరు దేశాల మధ్య అణు యుద్ధాన్ని తానే ఆపానన్నారు. లేదంటే లక్షలాది మంది ప్రాణాలు పోయేవన్నారు. అణు యుద్ధం జరిగి ఉంటే పెను ప్రమాదం సంభవించేదని పేర్కొన్నారు. ఇరు దేశాల మధ్య వాణిజ్యం మరింత బలోపేతం చేస్తానని ట్రంప్ వెల్లడించారు.

ఇదిలా ఉంటే ప్రధాని మోడీ సోమవారం రాత్రి 8 గంటలకు జాతినుద్దేశించి ప్రసంగించనున్నారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత మోడీ దేశ ప్రజలను ఉద్దేశించి మాట్లాడనున్నారు. అయితే ప్రెస్మీట్కు ముందు ప్రధాని మోడీ.. సీనియర్ మంత్రులు, ఉన్నతాధికారులు, సైనిక అధికారులతో ఉన్నత స్థాయి సమావేశం అయ్యారు. కీలక అంశాలపై చర్చించారు. పహల్గామ్ ఉగ్ర దాడి తర్వాత వేర్వేరు సందర్భాల్లో మోడీ మాట్లాడారు. కానీ ఆపరేషన్ సిందూర్ తర్వాత ప్రసంగించడం మాత్రం ఇదే తొలిసారి.

### ముగిసిన భారత్-పాకిస్థాన్

## డీజీఎంవోల చర్చలు



హాట్లైన్ ద్వారా చర్చలు జరిపిన భారత్-పాకిస్థాన్ డీజీఎంవోలు భారత్- పాకిస్థాన్ల మధ్య ఉద్రిక్తతలను తగ్గించేందుకు ఇరుదేశాల 'సైనిక కార్యకలాపాల డైరెక్టర్ జనరల్' చర్చలు ముగిశాయి. హాట్లైన్ ద్వారా జరిగిన ఈ చర్చల్లో భారత డీజీఎంవో లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘూయ్, పాకిస్థాన్ డీజీఎంవో మేజర్ జనరల్ కాశిఫ్ చౌదరి పాల్గొన్నారు. మధ్యాహ్నం 12 గంటలకే చర్చలు జరగాల్సి ఉండగా, సాయంత్రానికి వాయిదా పడ్డాయి. కాల్పుల విరమణ కొనసాగింపు, ఉద్రిక్తతల తగ్గింపు, పీవోకే తదితర అంశాలపై చర్చించినట్లు సమాచారం. పహల్గాం దాడి, ఆపరేషన్ సిందూర్, పాక్ సైన్యం కవ్వింపులు తదితర పరిణామాలతో ఇటీవల ఇరుదేశాల నడుమ ఉద్రిక్తతలు తీవ్రస్థాయికి చేరుకున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే మే 10న ఇరుదేశాలు కాల్పుల విరమణకు అంగీకరించాయి.

## ఛత్తీస్గఢ్లో మరోసారి భారీ ఎన్కౌంటర్

### 20 మంది మావోయిస్టులు హతం



బీజాపూర్ ఛత్తీస్గఢ్లో మరోసారి భారీ ఎన్కౌంటర్ జరిగింది. బీజాపూర్ సరిహద్దు ప్రాంతంలో జరిగిన ఎదురుకాల్పుల్లో 20 మంది మావోయిస్టులు హతమయ్యారు. 20 మంది మావోల్లో 11 మృతదేహాలకు పోస్టమార్టం పూర్తయింది. మిగతా మృతదేహాలకు కూడా పోస్ట్మార్టం జరుగుతోంది. చట్టపరమైన లాంఛనాలు పూర్తయ్యాక కుటుంబ సభ్యులకు మృతదేహాలు అప్పగించనున్నారు. ప్రస్తుతం మృతదేహాలను గుర్తించే పనిలో పోలీసులు ఉన్నారు. ఈ ప్రక్రియ పూర్తి కాగానే కుటుంబ సభ్యులు అప్పగించనున్నారు.

## "ఎస్-400" భయపడి చస్తున్నారు..

**సత్తా ప్రపంచానికి చాటిన భారత్..**

**ఆపరేషన్ సిందూర్ లో కీలకంగా మారిన ఎస్-400..**

**ఎస్-500ని కలిసి అభివృద్ధి చేయాలని భారత్ కి రష్యా ఆఫర్..**

**ఈ ఒప్పందమే కుదిరితే, ప్రపంచంలోనే అత్యుత్తమ వ్యవస్థ మన సొంతం..**



ఎస్-500: "ఆపరేషన్ సిందూర్"తో భారత్ అద్భుతం సృష్టించింది. స్వదేశీ టెక్నాలజీకి తోడుగా విదేశీ టెక్నాలజీ తోడైతే ఎలాంటి ప్రయోజనాలు ఉంటాయనేది మనం చూస్తున్నాం. పాకిస్తాన్ పంపిన డ్రోన్లను, క్షిపణులను మన ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు నిర్వీర్యం చేశాయి. భారత్పై ఎన్ని సార్లు దాడికి ప్రయత్నించినా దాయాది దారుణంగా విఫలమైంది. ఆకాష్, ఎస్-400 సుదర్శన చక్ర, బ్రహ్మోస్ వంటి వ్యవస్థలు చాలా బాగా పనిచేశాయి.ముఖ్యంగా, ఎస్-400 వ్యవస్థ పనితీరు ఇక్కడ హైలెట్గా నిలిచింది. పాక్ నుంచి వచ్చే డ్రోన్లు, క్షిపణుల్ని ఇంటర్సెప్ట్ చేసి, నింగిలోనే కూల్చేసింది. ఎస్-400 వ్యవస్థ పనితీరు ప్రపంచానికి తెలిసి వచ్చింది. ఇప్పుడు ఈ వ్యవస్థ కోసం పలు దేశాలు రష్యాని సంప్రదిస్తున్నాయి. ఇదిలా ఉంటే, ఇప్పుడు ఎస్-500 ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ రెడీ అవుతోంది. అయితే, రష్యా ఎస్-500ని భారత్తో కలిసి సంయుక్తంగా తయారు చేసే అవకా శాలు కనిపిస్తున్నాయి.రష్యా ప్రస్తుతం తన కొత్త %ూ%-500 వైమానిక రక్షణ వ్యవస్థపై పని చేస్తోంది. 2024లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రష్యా పర్యటన సందర్భంగా, భారతదేశంతో కలిసి %ూ%-500ను సంయుక్తంగా తయారు చేయాలని రష్యా మరోసారి ప్రతిపాదించింది. ఈ ఒప్పందం కుదిరితే, ప్రపంచంలోనే అత్యంత ఆధునిక వాయు రక్షణ సాంకేతికతను అభివృద్ధి చేసిన దేశాల జాబితాలో భారతదేశం చేరుతుంది. ఒక వేళ ఈ ఒప్పందం కుదిరితే ప్రపంచంలోనే అత్యుత్తమ ఎయి ర్ డిఫెన్స్ మన సొంతమవుతుంది. పాక్, చైనాలు భారత్పై కన్నేసే ప్రసక్తే ఉండదు.

**ఎస్-400 సుదర్శన చక్ర విజయం:**

ఎస్-400 ట్రయంఫ్ అనేది రష్యా అభివృద్ధి చేసిన ఉపరితలం నుండి గగనతల రక్షణ వ్యవస్థ. దీనిని 2007 సంవత్సరంలో మొదటిసారిగా రష్యా సైన్యంలో చేర్చారు. ఈ వ్యవస్థ 400 కిలోమీటర్ల దూరం నుండి విమానం, డ్రోన్లు, క్రూయిజ్ క్షిపణులు, బాలిస్టిక్ క్షిపణులు వంటి వైమానిక ముప్పులను గుర్తించి కూల్చేయగలదు. భారతదేశం ఈ వ్యవస్థకు 'సుదర్శన్ చక్ర' అని పేరు పెట్టింది.రష్యాతో భారత్ 5.43 బిలియన్ డాలర్లతో ఐదు ఎస్-400 రెజిమెంట్లను కొనుగోలు చేయడానికి 2018 అక్టోబర్లో ఒప్పందం కుదుర్చుకుంది. మూడు రెజిమెంట్లు భారత్కి డెలివరీ అయ్యాయి. 2026 నాటికి మరో రెండు వచ్చే అవకాశం ఉంది. ఉక్రెయిన్ రష్యా యుద్ధం కారణంగా కొంత ఆలస్యం జరిగింది.

## దేశవ్యాప్తంగా బీజేపీ తిరంగా యాత్ర

న్యూఢిల్లీ: పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా పాక్ ఉగ్రవాదులను మట్టుబెట్టేందుకు భారత సైన్యం చేపట్టిన "ఆపరేషన్ సిందూర్" విజయవంతం కావడం, భారత్తో కాల్పుల విరమణకు పాక్ దిగిరావడంతో భారతీయ జనతా పార్టీ దేశవ్యాప్తంగా తిరంగా యాత్ర నిర్వహించేందుకు నిర్ణయించింది. పాక్ ఉగ్రవాదంపై భారత సాయుధ బలగాలు సాధించిన విజయం, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వ ప్రతిభను హైలైట్ చేస్తూ 11 రోజుల పాటు ప్రచారం నిర్వహించనుంది. ఈనెల 13వ తేదీ నుంచి 23వ తేదీ వరకూ బీజేపీ కార్యకర్తలు, నేతలు దేశవ్యాప్తంగా జాతీయ పతాకాలు ప్రదర్శిస్తూ ర్యాలీలు నిర్వహించనున్నారు.

# నీళ్లు - రక్తం ఒకటి కాదు



- ఉగ్రవాదులు కలలో కూడా ఊహించని దెబ్బ కొట్టాం
- మన తల్లుల సిందూరం దూరం చేస్తే.. ఏం జరుగుతుందో చేసి చూపించాం..
- కేవలం మూడు రోజుల్లో పాకిస్తాన్ భయంతో వణికిపోయింది
- ఉగ్రవాదులను మట్టిలో కలిపేందుకు సైన్యానికి పూర్తి స్వేచ్ఛనిచ్చాం
- పహల్గామ్ ఉగ్రదాడి వ్యక్తిగతంగా బాధించింది
- పాకిస్థాన్ న్యూక్లియర్ బ్లాక్మెయిల్స్కు భయపడేది లేదు
- .మన భారత సైన్యానికి సెల్యూట్
- 'ఆపరేషన్ సిందూర్' పై జాతినుద్దేశించి ప్రధాని నరేంద్రమోడీ ప్రసంగం

దిల్లీ: ఉగ్రవాదులు కలలో కూడా ఊహించనంత దారుణంగా మన సైన్యం వారిని దెబ్బతీసిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. సైనికుల పరాక్రమం, సాహసాలకు సెల్యూట్ చెప్పారు. ఆపరేషన్ సిందూర్ అనంతరం ఆయన తొలిసారి జాతినుద్దేశించి ప్రసంగించారు.

"గడిచిన నాలుగు రోజులుగా భారత సైన్యం సామర్థ్యాన్ని, సంయమనాన్ని చూస్తున్నాం. నిఘా వర్గాల సామర్థ్యం, శాస్త్రసాంకేతిక సామర్థ్యాన్ని దేశం చూసింది. మన దేశం అసమాన వీరత్వాన్ని ప్రదర్శించింది. సైన్యం సాహసం, పరాక్రమాన్ని దేశం చూసింది. భారత రక్షణ దళాలు చూసిన ధైర్య సాహసాలు దేశానికి తలమానికం. పహల్గాంలో ఉగ్రవాదులు మతం పేరి అడిగి మరీ కుటుంబ సభ్యుల ముందు కాల్చి చంపారు. ఈ ఉగ్రదాడితో దేశమంతా నివ్వెరపోయింది. ఉగ్రవాద దాడులపై ప్రతి హృదయం జ్వలించింది"

"పౌరులు, పార్టీలు అన్నీ ఏకతాటిపైకి వచ్చి ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నిలబడ్డాయి. భారతీయ మహిళల నుదిటిపై సిందూరం తుడిచేసే వారికి ఎలాంటి బుద్ధి చెప్పాలో అదే ఆపరేషన్ సిందూర్. ఉగ్రవాదులు కలలో కూడా ఊహించనంత దారుణంగా భారత్ దెబ్బతీసింది. ఉగ్రవాదుల శిబిరాలపై భారత మిసైళ్లు, డ్రోన్లు కచ్చితమైన లక్ష్యంతో దాడులు నిర్వహించాయి. బహావల్పూర్, మురుద్కే లాంటి తీవ్రవాద స్థావరాలపై దాడి చేసి భీతావహ పరిస్థితిని భారత్ సృష్టించింది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఉగ్రవాదులు, ఉగ్రవాద సానుభూతిపరులకు ఏం చేస్తుందో భారత్ చెప్పింది. పాక్ గర్వంగా చెప్పుకొనే మిసైళ్లను ధ్వంసం చేశాం.

పాకిస్థాన్ విమానాలు గాల్లోకి ఎగరలేని పరిస్థితిని భారత్ తీసుకొచ్చింది. భారత్ చర్యలకు బెంబేలెత్తిపోయిన పాకిస్థాన్ కాల్పుల విరమణకు ప్రపంచం మొత్తాన్ని వేడుకుంది. పాక్ డీజీఎంవో కాల్పుల విరమణ చర్చలకు పరిగెత్తుకుంటూ వచ్చారు" ఉగ్రదాడి తర్వాత దేశం ఒక్కటిగా నిలిచిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. . దేశ ప్రజలందరి తరపున సైన్యానికి అభినందనలు చెబుతున్నానన్నారు. ఉగ్రవాదులను మట్టిలో కలిపేందుకు సైన్యానికి పూర్తి స్వేచ్ఛనిచ్చినట్లు చెప్పారు. పహల్గామ్లో అత్యంత దారుణంగా కుటుంబ సభ్యుల ముందు భాగస్వాములను ఉగ్రవాదులు చంపేశారని.. ఇది వ్యక్తిగతంగా తనను ఎంతగానో బాధించిందని మోడీ ఆవేదన వ్యక్తం చేశారు.



"ఆపరేషన్ సిందూర్ న్యాయం కోసం చేసిన ఓ ప్రతిజ్ఞ. భారత్కు వ్యతిరేకంగా పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తోంది. మన దాడితో పాకిస్థాన్ ఆత్మ రక్షణలో పడింది. ఒకే ఒక్కదాడితో పాకిస్థాన్ హడలెత్తిపోయింది. ఉగ్రవాదులను అంతమొందించాల్సిన పాకిస్థాన్ మనపై దాడి చేసింది. 100 మంది కరుడుగట్టిన ఉగ్రవాదులను అంతమొందించాం. పాకిస్థాన్ మిస్సైల్ రాకుండా అడ్డుకున్నాం." అని మోడీ తెలిపారు. ఉగ్రదాడి తర్వాత పాకిస్తాన్లోని ఉగ్ర స్థావరాలను నేలమట్టం చేశామని.. ఉగ్రమూకలను మట్టుబెట్టామని తెలిపారు. ఉగ్రవాదులను భారత క్షిపణులు, డ్రోన్లు హతమార్చాయి.. గ్లోబల్ టెర్రరిజానికి బహావల్పూర్ ఒక యూనివర్సిటీగా ఉంది.. అలాంటి వాటిని నేలమట్టం చేశామన్నారు. కేవలం మూడు రోజుల్లో పాకిస్తాన్ భయంతో వణికిపోయిందన్నారు.

"ఎలాంటి దుస్సాహసానికి పాక్ తెగబడినా భారత్ దళాలు చావు దెబ్బ కొట్టేందుకు సిద్ధంగా ఉన్నాయి. సర్జికల్ స్ట్రైక్స్, బాలాకోట్ దాడులు, ఆపరేషన్ సిందూర్.. ఉగ్రవాదంపై భారత్ వైఖరిని విస్పష్టంగా చెప్పాయి. ఉగ్రవాదంపై భారత్ షరతుల మేరకే చర్చలు ఉంటాయి. భారత్ నిర్ణయాలకు అనుగుణంగానే చర్చలు సాగుతాయి. పాకిస్థాన్ అణు బ్లాక్మెయిలింగ్ ఇక సహించేది లేదు. అణుశక్తి, అణ్వాయుధాల ఆధారంగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తే, భారత్ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదు. ఉగ్రవాదం ఏ రూపంలో ఎక్కడ ఉన్నా భారత్ తుదముట్టించి తీరుతుంది" అని ప్రధాని మోదీ ప్రసంగించారు.

"మే 10న పాకిస్థాన్ డీజీఎంవోను సంప్రదించింది. అప్పటికే పాకిస్థాన్లోని ఉగ్రవాదులను అంతమొందించాం. పాకిస్థాన్ చర్యలను బట్టే మన స్పందన ఉంటుంది. త్రివిధ దళాలు అప్రమత్తంగా ఉన్నాయి. ఆపరేషన్ సిందూర్తో ఒక కొత్త తరహా బుద్ధిని పాకిస్థాన్కు చూపించాం. అణు బెదిరింపులను ఏ మాత్రం సహించం." అని మోడీ అన్నారు.

ఆపరేషన్ సింధూర్ అనేది కేవలం పేరు కాదని, అది దేశంలోని కోట్లాది మంది ప్రజల మనోభావాలకు ప్రతిబింబమని అన్నారు. ఆపరేషన్ సింధూర్ అనేది న్యాయం అవిచ్ఛిన్న ప్రతిజ్ఞ. మే 6వ తేదీ అర్ధరాత్రి, మే 7వ తేదీ తెల్లవారుజామున ప్రపంచం మొత్తం ఈ ప్రతిజ్ఞ ఫలితంగా మారడాన్ని చూసింది. పాకిస్తాన్లోని ఉగ్రవాద శిబిరాలు, వారి శిక్షణా కేంద్రాలపై భారత దళాలు దాడి చేశాయన్నారు.

భారతదేశం ఇంత పెద్ద నిర్ణయం తీసుకోగలదని ఉగ్రవాదులు కలలో కూడా ఊహించి ఉండరని, కానీ దేశం ఐక్యంగా ఉండి, ముందుగా జాతి స్ఫూర్తితో నిండి ఉన్నప్పుడు, బలమైన నిర్ణయాలు తీసుకుంటామని, ఫలితాలు సాధిస్తామని ప్రధాని మోదీ అన్నారు.

సింధూరం తుడిచివేయడానికి అయ్యే నష్టాన్ని ఉగ్రవాదులు గ్రహించారా? ఉగ్రవాదులను తుడిచిపెట్టడానికి సైన్యానికి స్వేచ్ఛ ఉంది. ఉగ్రవాదంపై కఠిన చర్యలు తీసుకోవాలని దేశం మొత్తం కోరుకుంది. ఉగ్రవాదం, వ్యాపారం, చర్చలు పనిచేయవు. ఇప్పుడు పాకిస్తాన్తో చర్చలు పీఓకేపై మాత్రమే ఉంటాయి. ఉగ్రవాదం ఏదో ఒక రోజు పాకిస్తాన్ను నాశనం చేస్తుందని ప్రధాని మోదీ అన్నారు. పాకిస్తాన్ వైఖరిపై తదుపరి చర్యలు ఆధారపడి ఉంటాయన్నారు.

# యుద్ధమేం రొమాంటిక్గా ఉండదు

### బాలీవుడ్ మూవీ కూడా కాదు

### ఆర్మీ మాజీ చీఫ్ జనరల్ మనోజ్ నరవణే స్ట్రాంగ్ కౌంటర్



న్యూఢిల్లీ : భారత్, పాకిస్థాన్ మధ్య జరిగిన కాల్పుల విరమణ ఒప్పందంపై కొందరు వ్యతిరేకత వ్యక్తం చేస్తున్న వేళ, భారత ఆర్మీ మాజీ చీఫ్ జనరల్ మనోజ్ నరవణే కీలక వ్యాఖ్యలు చేశారు. యుద్ధమంటే బాలీవుడ్ సినిమా కాదని కౌంటర్ ఇచ్చారు. ఎన్నో కుటుంబాలు తమ ఆప్తులను కోల్పోవాల్సి వస్తుందని తెలిపారు. అందుకే ఎప్పుడైనా దౌత్యానికి మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ మేరకు పుణెలో ఓ కార్యక్రమంలో పాల్గొన్న నరవణే, పలు వ్యాఖ్యలు చేశారు.

**'ఆ ఆవేదన తరతరాల వరకు వెంటాడుతుంటుంది'**

యుద్ధం వల్ల సరిహద్దు ప్రాంతాల్లో ఉండే పౌరుల పరిస్థితి చాలా దారుణంగా ఉంటుందని తెలిపారు నరవణే. దాయాది దేశం ప్రయోగించే షెల్లింగ్ను చూడగానే చిన్న పిల్లలు కూడా రాత్రి పూట సురక్షిత ప్రాంతాలకే పరిగెత్తాల్సి వస్తుందని చెప్పారు. అందుకే యుద్ధ పరిస్థితుల్లో ఎవరైనా ప్రియమైన వారిని కోల్పోతే ఆ ఆవేదన తరతరాల వరకు వెంటాడుతూనే ఉంటుదని తెలిపారు.

**'రొమాంటిక్గా ఏం ఉండదు'**

అదే సమయంలో యుద్ధం బాలీవుడ్ సినిమా కాదని, రొమాంటిక్గా ఉండదని కౌంటర్ ఇచ్చారు. అది చాలా తీవ్రమైన అంశమని, ఎప్పుడైనా యుద్ధమనేది మనం ఎంచుకునే చివరి అవకాశంగా మాత్రమే ఉండాలని అన్నారు. అందుకే ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవల ఇది యుద్ధాల శకం కాదని చెప్పినట్లు గుర్తు చేశారు. కానీ తెలివితక్కువ వాళ్ల వల్ల బలవంతంగా యుద్ధం చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెప్పారు.

**'యుద్ధానికి ఎప్పుడూ సిద్ధమే- కానీ'**

అందుకే యుద్ధాన్ని నివారించేందుకే మనమెప్పుడూ మొగ్గు చూపాల్సిన అవసరం ఉందని చెప్పారు నరవణే. ఇప్పుడు చాలామంది పూర్తిస్థాయి యుద్ధానికి ఎందుకు వెళ్లడం లేదని ప్రశ్నిస్తున్నట్లు తెలిపారు. అయితే సైన్యంలో పనిచేసిన వ్యక్తిగా తాను యుద్ధానికి వెళ్లేందుకు ఎప్పుడూ సిద్ధమేనని పేర్కొన్నారు. కానీ దౌత్యాన్నే తొలి అవకాశంగా ఎంచుకుంటానని, చర్చలతోనే సమస్య పరిష్కారం కావాలని కోరుకుంటానని తెలిపారు.

అయితే భారత్-పాకిస్థాన్ మధ్య ప్రస్తుతం కాల్పుల విరమణ కొనసాగుతోంది. ఆ ఒప్పందం అనంతర పరిస్థితిపై ఇరు దేశాల మధ్య సోమవారం మధ్యాహ్నం కీలక చర్చలు జరగాల్సి ఉంది. కానీ అవి వాయిదా పడ్డాయి. సోమవారం సాయంత్రం చర్చలు జరిగాయి.

# పాక్ న్యూక్లియర్ ఫెసిలిటీపై భారత్ దాడి చేయలే



న్యూఢిల్లీ: ఆపరేషన్ సిందూర్ పేరిట చేపట్టిన సైనిక చర్యలో భాగంగా పాకిస్థాన్లోని కిరానా హిల్స్ వద్దనున్న అణుస్థాపరాన్ని భారత బలగాలు టార్గెట్ చేసినట్టు జరుగుతున్న ప్రచారాన్ని ఎయిర్ చీఫ్ మార్షల్ ఏకే భారతి తోసిపుచ్చారు. ఇందులో ఎంతమాత్ర నిజం లేదన్నారు. కిరానా హిల్స్ను భారత సైన్యం లక్ష్యంగా చేసుకోలేదని వెల్లడించారు.

ఆపరేషన్ సిందూర్పై త్రివిధ దళాల అధికారులు సోమవారంనాడు నిర్వహించిన సమావేశంలో మీడియా అడిగిన ప్రశ్నకు ఆయన స్పందిస్తూ, కిరానా హిల్స్ హౌసెస్లో కొన్ని అణ్వాయుధాలు ఉన్నట్టు సమాచారం ఇచ్చినందుకు మీడియాకు థాంక్స్ చెప్పారు. అయితే ఆ విషయం తమకు తెలియదని, కిరానా హిల్స్లో ఏమున్నప్పటికీ తాము టార్గెట్ చేసిన జాబితాలో మాత్రం అది లేదని వివరించారు. సర్గోధాలోని ముషాఫ్ ఎయిర్బేస్ను టార్గెట్ చేసినట్టు సైన్యం ప్రకటించడంతో అక్కడికి సమీపంలోని కిరానా హిల్స్పైనా సైన్యం దాడి చేసి ఉండొచ్చనే ఊహాగానాలు ఊపందుకున్నాయి. కిరానా హిల్స్ వద్ద అణునిల్వలు ఉన్నాయనే ప్రచారం సోషల్ మీడియాలో చోటుచేసుకుంది. పాక్లో తరచు భూకంపకాలకు కూడా దాడుల ప్రభావం ఉండొచ్చనే ఊహాగానాలు వెలువడ్డాయి.

విశాలమైన పర్యతప్రాంతమైన రాకీ హిల్స్ పాకిస్థాన్ రక్షణ శాఖ పరిధిలోకి వస్తుంది. స్థానికులు దీనిని 'బ్లాక్ మౌంటైన్స్' అని కూడా పిలుపుస్తారు. రబ్వాహ్ టౌన్షిప్, సర్గోధా సిటీ మధ్యలో ఇది ఉంది.

భారత్ స్వదేశీ రక్షణ వ్యవస్థ అద్భుతంగా పని చేసిందని ఎయిర్ మార్షల్ ఏకే భారతి అన్నారు. పాకిస్థాన్కు భారత్ ఎన్నో రెట్లు ఎక్కువ నష్టం కలిగించిందని చెప్పారు. ఈ సందర్భంగా కిర్నా హిల్స్ మీద దాడి గురించి కూడా మాట్లాడారు

భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన విషయం తెలిసిందే. కాల్పుల విరమణపై పలు రకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ ఊహాగానాలపై ఆపరేషన్ సింధూర్ గురించి సమాచారం ఇచ్చేందుకు సైన్యం సోమవారం మీడియా సమావేశం నిర్వహించింది.

ఇదే కాన్ఫరెన్స్లో ఎయిర్ ఆపరేషన్స్ డైరెక్టర్ జనరల్ ఎయిర్ మార్షల్ ఏకే భారతిని పాకిస్థాన్లోని కిర్నా హిల్స్లో ఉన్న అణు కర్మాగారాన్ని భారత్ లక్ష్యంగా చేసుకుందా అని ప్రశ్నించారు. దీనిపై ఎయిర్ మార్షల్ స్పందిస్తూ.. 'లేదు, మా వైపు నుంచి అలాంటిదేమీ జరగలేదు' అని బదులిచ్చారు.దీనిపై ఎయిర్ మార్షల్ భారతి మాట్లాడుతూ.. 'కిర్నా హిల్స్లో కొన్ని అణు స్థావరాలు ఉన్నాయని మాకు తెలియజేసినందుకు ధన్యవాదాలు. ఆ విషయం మాకు తెలియదు... మేము కిర్నా హిల్స్పై దాడి చేయలేదు, పాక్కు చెందిన 9 ఉగ్రవాద స్థావరాలను మాత్రమే భారత సైన్యం లక్ష్యంగా చేసుకుంది.' అని చెప్పారు.

భారత్-పాక్ల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరగడంతో సోషల్ మీడియాలో అనేక చర్చలు జరుగుతున్నాయి. పాకిస్తాన్లోని సర్గోధాలో కిర్నా హిల్స్ కింద ఉన్న ముషాఫ్ వైమానిక స్థావరంపై భారత్ దాడి చేసిందన్న చర్చ అందులో ఒకటి.పాకిస్థాన్ తన అణ్వాయుధాలు, మందుగుండు సామగ్రిని ఇక్కడే దాచి ఉంచుతుందని చెబుతుంటారు. ఇది అత్యంత రహస్యమైన సైనిక బంకర్. కొండలో ఉన్న రహస్య సొరంగాలు, అణ్వాయుధాలు ఉంచే ప్రదేశాలు దెబ్బతిని ఉండొచ్చని సోషల్ మీడియాలో వైరల్ అయింది. కానీ ఎయిర్ మార్షల్ దీనిని ఖండించారు. భారత స్వదేశీ గగనతల రక్షణ వ్యవస్థపై ఎయిర్ మార్షల్ భారతి మాట్లాడారు. స్వదేశీ ఆయుధాల పనితీరు కూడా అద్భుతంగా ఉందన్నారు.కోహ్లీ నా ఫేవరెట్ : లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్పాక్ దాడులను సమర్థవంతంగా తిప్పికొడుతున్న భారత్ డిఫెన్స్ వ్యవస్థను క్రికెట్ మ్యాచ్తో పోల్చారు లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్. టీమిండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ రిటైర్మెంట్ ప్రకటించిన విషయాన్ని మీడియా సమావేశంలో ప్రస్తావించారు. చాలా మంది లాగే నేను కూడా కోహ్లీకి వీరాభిమానిని అని చెప్పారు.

# జమ్మూ కాశ్మీర్ని పాకిస్తాన్లో భాగంగా చూపుతూ కాంగ్రెస్ పోస్ట్

### కర్ణాటకలో బీజేపీ, కాంగ్రెస్ మధ్య విమర్శలు..



కర్ణాటక కాంగ్రెస్ ఎక్స్లో చేసిన ఓ పోస్టు తీవ్ర వివాదాస్పదంగా మారింది. జమ్మూ కాశ్మీర్ని పాకిస్తాన్ భూభాగంగా చూపిస్తున్న ఫోటోని షేర్ చేసింది. పాకిస్తాన్కి ఐఎంఎఫ్ రుణాన్ని ఆపడంలో ప్రధాని నరేంద్రమోడీ, ఆయన ప్రభుత్వం విఫలమైందని విమర్శించడానికి, కాంగ్రెస్ ఈ ఫోటోని షేర్ చేసింది. దీనిపై వెంటనే నెటిజన్ల నుంచి తీవ్ర విమర్శలు రావడంతో, ఆ తర్వాత దీనిని డిలీట్ చేసింది. భారత్ పాకిస్తాన్ ఉద్రిక్తతలు కొనసాగుతున్న సమయంలోనే 1బిలియన్ డాలర్ల రుణాన్ని ఐఎంఎఫ్ పాకిస్తాన్కి అందించింది.

అయితే, ఈ వివాదంపై బీజేపీ తీవ్రంగా స్పందించింది. బీజేపీ నేత, ప్రతిపక్ష నాయకుడు ఆర్ అశోక తీవ్రంగా కాంగ్రెస్ని విమర్శించారు. కాశ్మీర్ని పాకిస్తాన్కి చెందినదిగా చూపించడంపై "పాపాత్మక పాకిస్తాన్ పట్ల తన కాంగ్రెస్ తన అభిమానాన్ని ప్రదర్శించింది" అని ఎద్దేవా చేశారు. మెత్తం మీద, కర్ణాటక కాంగ్రెస్ పార్టీ ఐటీ సెల్ పాకిస్తాన్ ఉగ్రవాదులు స్లీపర్ సెల్స్ అనడంలో ఎలాంటి సందేహం లేదని ఎక్స్ వేదికగా విమర్శించారు.

ఈ పొరపాటుపై కాంగ్రెస్ నేత, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ స్పందించారు. "ఇది చిన్న తప్పు. మేము పోస్ట్ని తొలగించాము." అని చెప్పారు. పదేపదే కాంగ్రెస్ పోస్టులు వివాదాస్పదం కావడం గురించి ప్రశ్నించిన సమయంలో, పోస్టులకు కారణమైన వారిని తొలగించినట్లు చెప్పారు.

